www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పెద్దపల్లి

మంగళవారం ▪ 29-8-2017



20

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది... అందులో భాగంగా సాగు చేసే రైతులకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది... వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి సాగు చేసే రైతులకు పెట్టుబడి కింద 4 వేల రూపాయలు ఇచ్చేందుకు రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేసింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల యజమానులకు, వ్యవసాయేతర భూములు కలిగిన వారికి, వివాదస్పద భూములు కలిగిన వారికి సాయం ఇవ్వమని ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక సహాయాన్ని పట్టా భూమి ఉన్న రైతులకే ఇస్తామని ప్రకటించడంతో కౌలు రైతులు నిరాశకు గురవుతున్నారు.


- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

6



- వచ్చే నెల 9లోగా రైతు సమన్వయ సమితిల ఏర్పాటు
- 10 నుంచి 14 వరకు రైతు సదస్సులు
- కమిటీలను నియమించనున్న ప్రభుత్వం
- రంగంలోకి మంత్రి, ఎమ్మెల్యేలు
- కౌలు రైతులకు స్థానం లేదు

సాగు చేస్తేనే సాయం..



ప్రతి గ్రామం అంకాపూర్‌గా ఎదగాలి

- రైతులు శాసించే స్థాయికి చేరాలి
- రూ. 6500 కోట్లతో పంట రుణాలకు నిధి ఏర్పాటు
- కాంగ్రెస్ నేతలవి చిల్లర రాజకీయాలు..
- రైతు అవగాహన సదస్సులో మంత్రి ఈటల రాజేందర్

7



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్



- కమ్మనైన అమ్మభాష తెలుగు...
- జిల్లాలోని 315 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం
- డిజిటలైజేషన్‌తోనే తెలుగు భాషకు పునర్జీవం..
- నేడు తెలుగు భాషా దినోత్సవం

- మంథని/యైటింక్లయిన్‌కాలనీ 20

దేశ భాషలందు తెలుగు లెస్స..

ఎంపీ బాల్కసుమన్ రాజీనామా చేయాలి



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

- రామగుండం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం
- సింగరేణి కార్మికులు టీబీజీకేఎస్‌కు బుద్ధి చెప్పాలి
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

- గోదావరిఖని 8

ఉద్రిక్తం

- కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదం
- బైక్‌ను ఢీకొట్టిన లారీ
- అక్కడికక్కడే విద్యార్థి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు
- ఎనిమిది గంటలపాటు గ్రామస్తుల ధర్నా
- పోలీసుల జోక్యంతో నష్టపరిహారంపై నేడు చర్చలు

7



ఆందోళనకు దిగిన గ్రామస్థులు, నాయకులు



మృతి చెందిన కుమార్(ఫైల్)

క్రీడలతో ఆరోగ్యం

- కళ్యాణ్‌నగర్

- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

మధ్య పేజీల్లో

ఉద్యోగ పర్వం

సెలవుల అనంతరం

పోస్టింగ్ నిబంధనలు...

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులు వివిధ కారణాలతో సెలవులో వెళ్లి ముగిసిన తర్వాత ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకుని కొంతకాలం వేచి ఉంటే దాన్ని 'తప్పని నిరీక్షణ' అంటారు. ప్రాథమిక నిబంధన (ఎఫ్.ఆర్) 9(13) ప్రకారం ఉద్యోగి సెలవు అనం తరం పోస్టింగ్ కోసం నిరీక్షించిన కాలాన్ని డ్యూటీగా పరిగణించి జీతభ త్యాలు ఇవ్వాలి. 'తప్పని నిరీక్షణ' కాలాన్ని డ్యూటీగా ప్రభుత్వం పరిగ ణించడం వలన ప్రభుత్వ ఖజానాపై అధిక భారం పడుతుందని సత్వరమే ఫైళ్లను పరిష్కరించాలని అన్ని శాఖల అధీకృత అధికా రులందరికీ నిర్ధిష్టమైన సూచనలు జారీ చేసింది. ఉద్యోగి డ్యూటీలో ఉన్నపుడు ఏ జీత భత్యాలకు అర్హుడో సెలవుల అనంతరం పోస్టింగ్‌లో చేరితే అంతే జీతభత్యాలు ఇవ్వాలి. ప్రతిస్థాయిలో మూడు రోజుల కంటే ఎక్కువ ఫైల్ ఉంచుకున్న వారు బాధ్యులు అవుతారు. 30రోజుల కంటే ఎక్కువ కంపల్సరీ వేట్‌గా పరిగణించాల్సి వస్తే నాన్ గెజిటెడ్ ఉద్యోగులకైతే శాఖాధిపతి మూడు రోజల కంటే ఎక్కువ కాలం ఫైల్‌ను ఉం చుకున్న వారందరినీ గుర్తించి వారికి వారి బాధ్యత ఆధారంగా కంపల్సరీ వేట్‌కు అయ్యే మొత్తమును ఆఅధికారి నుంచి రాబట్టేందుకు ఉత్తర్వులు ఇవ్వాలి. ఆతర్వాతే ఆర్థికశాఖకు నిర్ణీత ఫారంలో ప్రతిపాదనలు పంపాలి. కంపల్సరీ వేట్ గురించి తొలుత జీవో నెం.48, ఆర్థికశాఖ తేదీ 24-03-1981న జారీ చేసింది. 30రోజుల లోపల ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ఉద్యోగి తన తప్పిదం లేకుండా కొత్త స్టేషన్‌లో చేరకపోతే (పరిపాలన కారణాల వలన) శాఖాధిపతి 30రోజుల వరకు జాయినింగ్ టైంగా ఎఫ్ఆర్ 106(5) పరిగణించే అవకాశం ఉంది. అధికారులు ఈ విషయంలో సరైన చర్యలు తీసుకునేందుకు ఆర్థికశాఖ సర్క్యులర్ మోమో నెం. 56300-ఏ/210/ఎఫ్ఆర్ఐ/2005 తేదీ 16-03-2005 ద్వారా ఆదేశాలు ఇచ్చింది. అధికారులు మూడు రోజుల వ్యవధి కంటే ఎక్కువ ఫైల్‌ను ఉంచుకున్న వారికి వారి నుంచే రికవరీ ఉత్తర్వులు ఇచ్చి ఫైనాన్స్‌కు పంపాలి. ఇందులో ఏ మాత్రం సడలింపునకు తావు లేదని సర్క్యులర్‌లో ఆర్థికశాఖ పేర్కొంది. సెలవులో నుంచి వచ్చిన, ఏ ఇతర కారణాల వలన వచ్చిన ఉద్యోగికి పోస్టింగ్ ఇవ్వకపోతే సంబంధిత ఉద్యోగులు మూడు రోజులకు మించి ఫైల్‌ను పరిష్కరించకుండా దగ్గర ఉంచుకుంటే ఆ రోజులను లెక్కగట్టాలి. సరిపడే జీతభత్యాలను లెక్కకట్టి ఆ మొత్తమును ఆ అధికారి దగ్గర నుంచి నిష్పత్తి ప్రకారంగా రాబట్టుటకు ఉత్తర్వులు ఇవ్వాలి.

నిబంధనలు కార్యరూపం దాల్చడం లేదు

● భోగ శశిధర్, టీఎన్జీవోల జగిత్యాల జిల్లా కోకన్వీనర్



ప్రభుత్వ నిబంధనలు కార్యరూపం దాల్చడం లేదు. ప్రత్యేకంగా శాఖాధిపతుల కార్యాలయాల్లో ఉద్యోగి నుంచి సెలవు దరఖాస్తు ఇష్టపూర్వకంగా గాని, ఒత్తిడి తీసుకువచ్చిగాని సెలవుగా పరిగణిస్తున్నారు. ఈ విషయాల్లో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు విన్నవిం చుకుంటే తగిన న్యాయం చేసేలా చర్యలు చేపడుతాం. ఉద్యోగులకు ఏ సెలవులు లేకపోతే జీతభత్యాలు లేని సెలవుగా పరిగణించుకోవచ్చు.

అదరగొట్టే: విండోస్ 10 ఫీచర్లు

● కొత్త వర్షన్‌లో ఎన్నో ఆప్షన్లు ● ఆకట్టుకుంటున్న లేటెస్ట్ ఆపరేటింగ్ సిస్టమ్

కోరుట్ల: 'మైక్రోసాఫ్ట్ విండోస్'.. అప్పట్లో విండోస్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం ఓ పెను సంచలనం.. ప్రపంచంలోనే ఎక్కువ కంప్యూటర్లలో వినియోగిస్తున్న ఆపరేటింగ్ సిస్టమ్ 'మైక్రోసాఫ్ట్ విండోస్'.. ఇప్పటికీ కంప్యూటర్ 'ప్లాట్‌ఫామ్'లో 'మైక్రోసాఫ్ట్ విండోస్'దే పైచేయిగా నిలుస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను ప్రవేశపెడుతు వినియోగదారులను ఆకట్టుకుంటోంది. మైక్రోసాఫ్ట్ 'ఎంఎస్ -డాస్' అపరేటింగ్ సిస్టమ్‌తో మొదలై 'జీయూఐ' (గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్) ఆపరేటింగ్ సిస్టమ్‌గా ప్రపంచంలోనే నంబర్‌వన్ ఆపరేటింగ్ సిస్టమ్‌గా ఉంది. ఇటీవల 'మైక్రో సాఫ్ట్' ప్రవేశ పెట్టిన 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్ వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'విండోస్-10'లో కొత్తగా వచ్చిన ఫీచర్లపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

'విండోస్-10' పనిచేయాలంటే...

మీ పర్సనల్ కంప్యూటర్ లేదా ల్యాప్‌ట్యాప్, ట్యాబ్లెట్‌లలో 'విండోస్-10'ను వినియోగించాలంటే కొన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. విండోస్-10 అప్‌గ్రేడ్ చేసుకునే ముందు మీ సిస్టమ్‌లో అప్పటికే విండోస్-7 లేదా విండోస్-8.1 వినియోగించి ఉండాలి. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండానే విండోస్-10కు అప్‌గ్రేడ్ అవ్వవచ్చు. విండోస్-10 ఇన్‌స్టాల్ చేసుకునే కంప్యూటర్,ల్యాప్‌టాప్‌లలో మినిమమ్ రిక్వైర్‌మెంట్‌లు కలిగి ఉండాలి. కంప్యూటర్‌లో 1జీహెచ్‌జెడ్ ప్రాసెసర్, కనీసం 1జీబీ ర్యామ్, 16 జీబీ హార్డ్‌డిస్క్ స్పేస్‌ను కలిగి ఉండాల్సి ఉంటుంది. వీటిని పరిగణలోకి తీసుకోకుండా మీరు 'విండోస్-10'ను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రయ త్నిస్తే కుదరదు. దీనికి తోడు ఒక్కోసారి డాటా కూడా తొలగిపోయే ప్రమాదాన్ని కొనితెచ్చుకునే అవకాశముంది. ఇన్ స్టాల్ చేసేముందే ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుంటే 'విండోస్-10' సేవలను ఆనందించవచ్చు.



కొత్త ఫీచర్లు ఇవే...

ఇటీవల విడుదలైన 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్ ఫీచర్లు వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ ఆపరేటింగ్ సిస్టమ్ గురించి ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే సు మారు 1.5 కోట్ల మంది వినియోగదారులను 'విండోస్-10' కలిగి ఉంది. వచ్చే రెండు, మూడేళ్లలో వంద కోట్ల డివైస్‌లలో 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటారని సంస్థ అంచనా వేస్తోంది.

● విండోస్-8లో టచ్‌స్క్రీన్‌లో కూడా ఉపయోగించ గలిగిన కొన్ని ఫుల్‌స్క్రీన్ అప్లికేషన్లను మైక్రోసాఫ్ట్ ప్రవేశ పెట్టింది. కానీ 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్‌లో వీటిని ఐచ్ఛికంగా మార్చారు. 'విండోస్-10'ను డెస్క్‌టాప్, ట్యాబ్‌లెట్, స్మార్ట్‌ఫోన్‌లో కూడా ఎలాంటి మార్పు లేకుండా వినియోగించుకునే అవకాశం కల్పిస్తుండడంతో వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు.

● విండోస్-10లో పాతతరం విండోస్‌లోని స్టార్టప్ మెనూను తిరిగి ప్రవేశపెట్టారు. విండోస్-8లో ఫుల్‌స్క్రీన్ స్టార్ట్‌మెనూ ప్రవేశపెట్టారు. చాలా మంది ఈ మెనూను ఇష్టపడడం లేదని తేలడంతో విండోస్-10లో కొత్తగా స్టార్టప్ మెనూను ప్రవేశ పెట్టారు. ఇప్పుడు కావాలనుకున్న వారు 'ఫుల్‌స్క్రీన్' మెనూను కూడా వినియోగించుకోవచ్చు.


● విండోస్-10లో 'కార్టానా' అనే కొత్త అప్లికేషన్‌ను అభి వృద్ధి చేశారు. దీని ప్రత్యేకత గొంతు శబ్దం గుర్తిం చడం. 'విండోస్-10' సిస్టమ్ ఎదుట కూర్చొని మనం ఇచ్చే ఆజ్ఞలను వింటుంది. మన అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు స్పందిస్తుంది. ఏదైనా మెయిల్‌ను పంపించడానికి 'కార్టానా' ప్రత్యేకంగా ఉపయోగపడనుంది. మనం ఆజ్ఞాపించడమే ఆలస్యంగా 'బార్'లోని ఇంటర్నెట్‌లో ఆ వాణిజ్య సంస్థ కు సంబంధించిన వివరాలను వెంటనే ఆటోమెటిక్‌గా సేకరిస్తుం ది. దీని ద్వారా ఒకే ఒక క్లిక్ ద్వారా ఎక్కడికైనా సులభంగా మెయిల్ పంపించుకోవచ్చు.



విండోస్-10 ఆప్షన్లు

● విండోస్ స్టోర్‌లోని యూనివర్సల్ యాప్స్‌ను ఒక్కసారి డౌన్‌లోడ్ చేసుకుంటే... విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసే డివైస్‌లన్నింటిలో ఇంటిగ్రేట్ అవుతాయి. ఇది వరకు విండోస్ డెస్క్ టాప్‌లకు మాత్రమే ఓపెన్‌గా ఉండేది. తరువాత ట్యా బ్స్‌కు, ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ మొబైల్‌కు ఓఎస్ అయింది. ఇలా మూడింటిలోనూ ఏ డివైస్‌కు తగినట్లుగా ఆ డిస్‌ప్లేను 'విండోస్-10'లోనే చూడ గల ము. మరే ఇతర ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఇలాంటి ఫీచర్ లేదు.

● సాధారణంగా గూగూల్ క్రోమ్, ఫైర్‌ఫాక్స్‌లతో పాటు విండోస్‌లో డిఫాల్ట్‌గా వచ్చే 'ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్' ఉంటుంది. 'విండోస్-10'లో ఇందుకు భిన్నంగా 'మైక్రోసాఫ్ట్ ఎడ్జ్' అనే కొత్త బ్రౌజర్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో అత్యాధునిక బ్రౌజర్లలో ఉన్న ఆప్షన్లు అన్నీ ఉంటాయి.




విండోస్-10 లోగో

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

పాతపెన్షన్‌తోనే ఉద్యోగులకు భద్రత

● రాపర్తి నర్సయ్య, టీఎస్‌సీపీఎస్ఈఊ జిల్లా ఉపాధ్యక్షుడు

రాయికల్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. రాష్ట్రంలో చాలా మంది సీపీఎస్ ఉద్యోగులు మరణించారు. పదవీ విరమణ పొందారు. గ్రాడ్యూటీ లేకపోవడం వల్ల సహాయం అందడం లేదు. పదవీ విరమణ పొందిన తర్వాత సీపీఎస్ ఉద్యోగులకు ప్రయోజనాలు తక్కువే. ఒకే కార్యాలయం, పాఠశాలల్లో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాతపెన్షన్ వర్తింపజేయాలి. పాతపెన్షన్‌తోనే ఉద్యోగులకు వారి కుటుంబాలకు భద్రత, ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీఎం పాతపెన్షన్ పునరుద్ధరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. పాతపెన్షన్ కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన దీక్షలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొనాలి.



ఉద్యోగి వాయిస్

ఉద్యోగ కల్పనకు దరఖాస్తుల స్వీకరణ

ధర్మారం : డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన భారత ప్రభుత్వం ద్వారా జిల్లాలోని ధర్మారం మండలం నుంచి క్రైరోన్ కాంపోజిట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న గ్రామీణ నిరుద్యోగ యువకులకు ఉచిత సెక్యూరిటీ గార్డు శిక్షణ, ఉద్యోగ కల్పనకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సెర్ప్ సంస్థ ధర్మారం ఏపీఎం కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 10వతరగతిలో పాస్ లేదా ఫెయిల్, 18 నుంచి 30ఏళ్ల లోపు వయస్సు, 167 సెంటిమీటర్ల ఎత్తు, 55 కిలోల బరువు ఉండాలన్నారు. 4 వారాల శిక్షణ అనంతరం హైదరాబాద్‌లో ఉద్యోగం చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ధర్మారంలోని కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

యువతి ఆత్మహత్య

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కల్లెరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొడ్డల రేణుక(18)కడుపు నొప్పి భరించలేక ఆదివారం సాయంత్రం ఇంట్లో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పంది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.వైద్యం అందుతుండగానే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దేవేందర్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల శివారులోని రహదారిపై సోమవారం 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్‌ఐ షేక్ జానీ పాషా తెలిపారు. బియ్యం తరలిస్తున్న ఓదెల మండలానికి చెందిన వెంకటస్వామి, రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అక్రమ కేసులను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకుల ఆందోళన

● చేతులకు సంకెళ్లతో నిరసన



చేతులకు సంకెళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జ్యోతినగర్ : కాళేశ్వరంపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల గోడు చెప్పేందుకు వెళ్లిన మాజీ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి హర్కార వేణుగోపాల్‌రావు, ఇతర నాయకులపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టారని నిరసిస్తూ సోమవారం ఆ పార్టీ శ్రేణులు ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. నాయకులు చేతులకు సంకెళ్లు కట్టుకొని వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ర్యాలీగా వచ్చిన కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ రైతులు, దళితుల పక్షాన పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అణచివేయాలని తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో డ్రామా నడిపించిని ఎద్దేవా చేశారు. టీఆర్‌ఎస్ పాలనలో రైతులు, విద్యార్థులు, కార్మికులు, దళితులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, భవిష్యత్‌లో ప్రజలే టీఆర్‌ఎస్‌కు బుద్ధి చెబుతారన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై కాంగ్రెస్ నిరంతరం ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు. తక్షణం కాంగ్రెస్ నాయకులపై బనాయించిన కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ కార్పొరేషన్ ఏరియా ఉపాధ్యక్షుడు చిలుక శ్రావణ్ ధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బడికెల రాజలింగం, మాజీ పార్టీ అధ్యక్షుడు ఎం.రవికుమార్, కార్పొరేటర్లు కొలిపాక సుజాత, కె.వితారెడ్డి, పెద్దెల్లి ప్రకాష్, నాయకులు గోలివాడ ప్రసన్నకుమార్, ఎండీ.రహీం, జూపూడి అమరేశ్వర్‌రావు, గడ్డం శేఖర్, చిలుక రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కేజీబీవీ ఉద్యోగులు

కలెక్టరేట్ : కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇనుగుర్తి గంగాధర్, గొల్కొండ శ్రీధర్ అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ టీచర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ల ఎదుట ధర్నాలలో భాగంగా పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంవత్సర కాలంగా వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని అనేక రూపాల్లో పోరాటాలు చేసిన ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు. వేతనాల పెంపుపై కేజీబీవీ సొసైటీ తీర్మానం చేసి రెండు నెలలైనా అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అదనపు పని ఉంటుందని, దానికి అదనపు వేతనం చెల్లించాల్సిందిపోయి జీతాలనే చెల్లించడం లేదని వారు ఆరోపించారు.

పనిచేసిన కాలానికి జీతాలు చెల్లిస్తే వేసవి సెలవుల్లో ఎలా బతకాలో అర్థంకాని పరిస్థితి ఉందన్నారు. కేజీబీవీలలో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్లకు 37 వేలు, ఉపాధ్యాయులకు 28 వేలు, పీఈటీలకు 22 వేలు, అకౌంటెంట్‌కు 20 వేలు, ఏఎన్ఎంలకు 18 వేలు, కుక్‌లకు 14 వేలు, నాల్గో తరగతి 13 వేల చొప్పున పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జ్యోతి, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇనుగుర్తి గంగాధర్, గొల్కొండ శ్రీధర్, పెద్దపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంపల సీతారాములు, లక్ష్మణ్, కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కలెక్టరేట్ : జిల్లాలో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం గణేష్ నిమజ్జనం ఉత్సవాలపై ఇన్‌చార్జి కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మెడికల్, లైటింగ్ వంటి ఏర్పాట్లను చేయాలన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలన్నారు.

వినాయక నిమజ్జనం సమయంలో విగ్రహాలను సీరియల్ నంబర్‌గా రూట్ మ్యాప్ కేటాయించాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, భారీ క్రేన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. చౌరస్తాలలో లైట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ శాఖ నిమజ్జనానికి భద్రత పెంచాలని, అసాంఘిక శక్తులు వచ్చే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాకు ఆరు భారీ క్రేన్‌లు కేటాయించారన్నారు. వాటిలో రెండు క్రేన్‌లు పెద్దపల్లికి, మూడు క్రేన్‌లు గోదావరిఖని పరిధిలో, మరో క్రేన్ మంథని పరిధిలో ఉంటాయని పేర్కొన్నారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన వారు సెప్టెంబర్ 2 సాయంత్రంలోగా కలెక్టరేట్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, ఆర్‌డీఓ పద్మయ్య, డీసీపీ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ సింధూశర్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన గొర్రెలు అందించేందుకు కృషి

కాల్వశ్రీరాంపూర్ : గొల్లకుర్మలకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన గొర్రెలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు తమ్మడబోయిన ఓదెలు యాదవ్ అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ యాదవుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. గొల్లకుర్మలకు 75 శాతం సబ్సిడీతో పెద్దపల్లి జిల్లాకు మొదటి విడతలో 13000 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. అందులో 470 యూనిట్లు గ్రౌండింగ్ కాగా మిగతా యూనిట్ల కోసం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా నుంచి గొర్రెలను తెప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీటి కోసం ప్రభుత్వం అంబులెన్స్ కూడా మంజూరు చేసిందని తెలిపారు. ఈ అంబులెన్స్‌ద్వారా ఉచితంగా గొర్రెలకు మందులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లా డైరెక్టర్ తాత రాజు యాదవ్, మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, రాజు యాదవ్, మేడిదల రాజ్‌కుమార్, కూకట్ల నవీన్, కొత్త గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్కౌట్స్ అండ్ గైడ్ శిక్షణ

గోదావరిఖని: స్థానిక బెడెన్ పావెల్ పార్కులో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ శిక్షణ కొనసాగుతోంది. సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపునకు రెండవ రోజు సోమవారం సింగరేణి ఆర్‌జీ-1 సెక్టార్-2 పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ సుందర్‌రావు హాజరై స్కౌట్స్ అండ్ గైడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు లీడర్ కే భాస్కర్, రోవర్ స్కౌట్ లీడర్ కే రాంచందర్, స్కౌట్ మాస్టర్ పీ సాయి నిరంజన్, సుధాకర్, రవికిరణ్, వేణు, శక్తికుమార్, సాజిత్, ప్రకాష్‌రావు, కుమారస్వామి, సుగుణరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు వృథా కావు



విద్యుత్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

లక్ష్మీనగర్: విద్యుత్ చార్జీల పెంపుపై చేపట్టిన ఉద్యమంలో అమరులైన వారి తాగ్యాలు వృథా కావని సీపీఐ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ అన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీలు ఆందోళన చేపడితే పోలీసులు లాఠీ చార్జి, బాష్పవాయువు ప్రయగించి గుర్రాలతో తొక్కించి కాల్పులు జరిపారని గుర్తు చేశారు. పార్టీ నగర అధ్యక్షుడు గోసిక మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు టీ రమేష్‌కుమార్, ఓదమ్మ, మద్దెల దినేష్, శంకర్, కనకయ్య, సూర్య, రామస్వామి, సుధీర్, విజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పాలకుర్తి: పాలకుర్తి మండలం కన్నాల గ్రామ శివారులో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్న వారిని బసంత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3,150స్వాధీనం చేసుకుని ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు.

సీఐటీయూలో చేరికలు

గోదావరిఖని: సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా వర్క్‌షాప్‌లో పని చేస్తున్న కన్వేయర్ డ్రైవర్లు సీఐటీయూలో చేరారు. సోమవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. సింగరేణిలో 25వేల మంది కాంట్రాక్టు కార్మికులున్నప్పటికీ వారికి కనీస సౌకర్యాలు, వేతనాలు అందడం లేదన్నారు. వాటి సాధన కోసం సమరశీల పోరాటాలు చేస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్నామని పేర్కొన్నారు. నాయకులు సీహెచ్ ఓదెలు,మెండె శ్రీనివాస్, రవి, ఆరీఫ్, సాయిబాబు, మల్లేష్, శేఖర్, రాంచందర్, శేఖర్, సారయ్య, సాగర్ పాల్గొన్నారు.

రజకసంఘం పట్టణాధ్యక్షుడిగా రాజమౌళి

యైటింక్లయిన్‌కాలనీ: రజక సంఘం పట్టణ అధ్యక్షుడిగా జాలిగపు రాజమౌళి ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి రవీందర్, ఉపాధ్యక్షుడిగా ఓరకంటి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడిగా గుడికందుల శేఖర్, ప్రధానకార్యదర్శిగా వేములకొండ అశోక్, గౌర వాధ్యక్షుడిగా గడికందుల భూమయ్యలను ఎన్నుకున్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

కళ్యాణ్‌నగర్: చైతన్య మానవ వేదిక ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని వంద పడకల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పంపిణీ చేశారు. సంస్థ సభ్యుడు నామని శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యశ్రీ, వేదిక అధ్యక్షుడు కొప్పుల శంకర్, నూతి సురేష్‌కుమార్, బర్ల రమేష్, నరేష్‌కుమార్, నగేష్, సురేష్, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వేదిక సభ్యులు

నిమజ్జనంను ప్రశాంతంగా జరుపుకోవాలి

- మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ
- కొనసాగుతున్న గణేష్ నవరాత్రులు, అన్నదానాలు , పూజలు



భోజనం వడ్డిస్తున్న జెడ్‌పీటీసీ సంధ్యారాణి



కాలనీ షాపింగ్ కాంప్లెక్స్‌లో హోమం చేస్తున్న భక్తులు

అంతర్గాం: గణపతి నరవాత్రుల పూజలతో పాటు చివరి రోజు నిమజ్జన యాత్రను సైతం ప్రశాంతంగా జరుపుకోవాలని రామగుండం కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తా విఘ్నేశ్వర మిత్రమండలి మండపంలో పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.

మండపాల వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో అన్నీ కులాలు, మతాల ప్రజలు కలిసి మెలసి భాగస్వామ్యులు కావడం కుల మతాల ఐక్యతను చాటుతుందన్నారు. ఈ ఆనవాయితీని మరింత పెంచేందుకు, బలపడేందుకు అంతా శ్రమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్య క్షుడు దీటి బాలరాజు, కార్పొరేటర్లు మహ్మద్ నస్రీమ్‌బేగం, మారుతి, అభిషేక్‌రావు, నర్సయ్యతో పాటు విఘ్నేశ్వర మిత్రమండలి నిర్వహకులు పాల్గొన్నారు. కాగా హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని రామగుండం జెడ్‌పీటీసీ కందుల సంధ్యారాణి ప్రారంభించారు.

యైటింక్లయిన్‌కాలనీ: కాలనీలో గణపతి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం సిటికేబుల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద సిటికేబుల్ యాజమాన్యం ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు.

ఈకార్యక్రమాల్లో జీఎం విజయబా బు, సీఐ దేవారెడ్డి, డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్ స్టాలిన్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాష, టీఆర్ఎస్ నాయకుడు కోరుకంటి చందర్‌లతో పాటు వివిధ పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొ న్నారు. అల్లూరు రోడ్డులోని ఏఆర్ యూత్ గణనాథుని వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్ స్టాలిన్‌గౌడ్, కోరుకంటి చందర్‌లు పాల్గొనగా సంతోష్‌నగర్‌లో జరిగిన ప్రత్యేక పూజలు అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ గణేష్ మండపం వద్ద గణపతిహోమం నిర్వహించారు. ఈపూజల్లో విజేందర్‌రెడ్డి, కండెం సురేష్, సంపత్‌రావు, రవీందర్, చందు, మహేందర్‌రెడ్డిలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

పోలీసు అదుపులో బుగ్గల శ్రీను హత్యకేసు నిందితులు?

గోదావరిఖని : గోదావరిఖనిలో సంచలనం సృష్టించిన రౌడీషీటర్ బుగ్గల శ్రీను హత్యకేసులో నిందితులను సోమవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రధాన నిందితుడు రవిశంకర్‌తోపాటు నరేష్, రవిని అదుపులోకి తీసుకోగా ఆటో డ్రైవర్ రాజేష్, నాగరాజు, సురేష్ పరారీలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో ఆరుగురు పాల్గొన్నట్టు భావిస్తున్నారు. సెల్‌టవర్ లొకేషన్ సహాయంతో మిగతా ముగ్గురి ఆచూకీ గుర్తించినట్టు తెలుస్తోంది. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులను ఏసీపీ ఆధ్వర్యంలో విచారిస్తున్నట్టు సమాచారం. కాగా ఈ ఘటన పూర్వపరాలపై పట్టణ ప్రజలు, పోలీసుల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భూవివాదంలో జోక్యం చేసుకున్నందుకే హత్య చేశారా లేదా వీరి వెనుక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రవిశంకర్ మంచిర్యాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించడం, అతడు రియల్ ఎస్టేట్ చేసిన భూమి కోర్టువివాదాల్లో చిక్కుకున్నట్టు తెలుస్తోంది. దీంతో రవిశంకర్ గోదావరిఖనిలో భూములు అమ్మిన వారికి డబ్బులు ఇవ్వకుండ కొంత కాలంగా ఇబ్బంది పెడుతున్న విషయంపై వివాదం నెలకొంది. ఈ విషయమై పలు మార్లు మంచిర్యాల, గోదావరిఖని పోలీస్‌స్టేషన్‌లలో బాధితులు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. బాధితులకు డబ్బులు ఇచ్చే విషయంలో రౌడీషీటర్ బుగ్గల శ్రీను బెదిరించడం వల్లే తాము హత్య చేయాల్సి వచ్చిందని నిందితులు పేర్కొంటున్నట్టు తెలుస్తోంది. కాగా నిందితులు స్వతహా గా చేశారా లేక వీరికెవరైన 'భరోసా' ఇచ్చారా అనే కోణం లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రవిశంకర్ గతంలో టుటౌన్ పరిధిలో జరిగిన ఒక హత్యకేసులో నిందితుడు.

ఎన్‌టీపీసీ అన్నపూర్ణకాలనీకి చెందిన నాగరాజు రౌడీషీటర్ నీలపు వంశీకి మిత్రుడు. అతడు కోర్టు వద్ద నుంచి పరారీకావడంలో సహాయం చేశాడనే కేసులో నాగరాజు నిందితుడు. నాగరాజుకు బుగ్గల శ్రీను మధ్య కూడా కొంత వివాదం ఉన్నట్టు తెలుస్తోంది. మిగతా వారిలో ఒకరిద్దరు చిన్నచిన్న నేరాల్లో పాల్గొన్నవారే. వీరంతా ముఠాగా ఏర్పడి హత్యకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు.

సంచలనం కోసమే హత్యపై ప్రచారమా...

ఘటన జరిగిన వెంటనే ఆరుగురు నిందితులు ఆటోలో పరారయ్యారు. ఉదయం 8.20 గంటలకు హత్య జరిగితే 9 గంటల లోపే నిందితుల నుంచి వారి మిత్రులకు పెద్ద ఎత్తున ఫోన్‌కాల్స్ వెళ్లినట్టు తెలుస్తోంది. తామే బుగ్గల శ్రీనును హత్య చేశామంటూ పేర్కొన్నట్టు సమాచారం. దీంతో పారిశ్రామిక ప్రాంతంలో పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తిని హత్య చేశామని ప్రచారం చేసుకోవడం ద్వారా నేర వ్యవస్థలో తమకు గుర్తింపు తెచ్చుకునేందుకు నిందితులు ప్రయత్నించినట్టు తెలుస్తోంది.

భవిష్యత్‌లో సెటిల్‌మెంట్లకు, బెదిరించే చర్యలకు పునాది వేసుకనే క్రమంలోనే ఈ ప్రచారం చేసుకుని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ తరహా చర్యలు మరింత ప్రమాదకరమైన పరిస్థితులను తెచ్చిపెడుతాయని భావిస్తున్నారు.

'జాతీయ సంఘాలకు ప్రత్యామ్నాయం విప్లవ సంఘాలే'



మాట్లాడుతున్న సాధినేని వెంకటేశ్వరరావు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో జాతీయ సంఘాలకు ప్రత్యామ్నాయం విప్లవ సంఘాలేనని జీఎల్‌బీకేఎస్ (ఇఫ్టూ) అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి సీఈఆర్ క్లబ్‌లో జరిగిన రామగుండం రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాధినేని మాట్లాడారు.

సింగరేణిలో దశాబ్దాలుగా పాతుకుపోయిన జాతీయ సంఘాలు వేజ్‌బోర్డు, ఆర్థికపరమైన అంశాలకే పరి మితయ్యాయని, కార్మిక హక్కులు, యాజమాన్య నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేసింది లేదన్నారు. కోడ్‌ఆఫ్ డిసిప్లేన్ సవరించకుండా ఎన్నిక లు నిర్వహించడంతో కార్మికులకు అన్యాయం జరుగుతుందని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈసమావేశంలో రామగుండం రీజియన్ నాయకులు ఐ కృష్ణ, విశ్వనాథ్, రమేష్, కృష్ణ, రాజయ్య, రామకృష్ణ, రాజేందర్, మల్ల య్య, కొంరయ్య, రామస్వామి, అంజయ్యలు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా రాజన్న



రాజన్న



రఘు

కోల్‌సిటీటౌన్: పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన ఆకుల రాజన్న ఎన్నికయ్యారు. ఈ మేరకు ఇటీవల పెద్దపల్లిలోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో జరిగిన ఎన్నికల్లో రాజన్నను అధ్యక్షుడిగా ఎన్నిక చేశారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా పని చేశారు.

జిల్లా కార్యదర్శిగా దాసరి రఘు

పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన దాసరి రఘు ఎన్నికయ్యారు. పెద్దపల్లిలో జరిగిన ఎన్నికల్లో అనూహ్య మెజార్టీతో గెలుపొందాడు. విలేజ్ రామగుండంలో ఎస్‌జీటీగా పని చేస్తున్న రఘు గతంలో రామగుండం మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా పని చేసి సంఘ కార్యకలాపాల్లో, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు.

కార్మికులకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 ఏరియా పరిధిలోని కార్మికులకు క్వార్టర్లను కేటాయించేందుకు సోమవారం అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు.

సీఈఆర్ క్లబ్‌లో జరిగిన కౌన్సెలింగ్‌లో 514 క్వార్టర్లను లిస్ట్‌లో ఉంచిన అధికారులు, అర్హులైన 63మంది కార్మికులకు క్వార్టర్లను అలాట్ చేశారు. ఈకౌన్సెలింగ్‌లో ఎస్‌ఓటూ జీఎం రవీందర్, డీజీఎం వెంకటేశ్వరరావు, పర్సనల్ అధికారులు అరవిందరావు, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

రేపు రైతు సమన్వయ సమితిల ఏర్పాటు అవగాహన

మంథని: సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈనెల 30న సెంటినరీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్యే పుట్ట మధు అధ్యక్షతన జరిగే రైతు సమన్వయ సమితుల ఏర్పాటు సమావేశాన్ని విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి సోమవారం కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితిల ఏర్పాటుపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. సమితిలను ఏర్పాటు చేసుకొని రైతులఉ అభివృద్ధి చెందేలన్నారు. దీర్ఘకాలిక రుణాల కింద మండలం లోని గుంజపడుగు గ్రామానికి చెందిన ఊదరి లక్ష్మికి రూ.1.45 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

కేసీఆర్ పాలనతోనే తెలంగాణ అభివృద్ధి

రాజకీయ ఉనికి కోసమే శ్రీధర్‌బాబు విమర్శలు

కమాన్‌పూర్ : టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మాజీమంత్రి శీధర్‌బాబుకు లేదని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు శ్రీధర్‌బాబు కేసీఆర్ పాలనను విమర్శించడం హాస్యస్పదంగా ఉందని, 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధి మూడేళ్లలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి కార్యర్తలే అభివృద్ధి చెందారే తప్ప సామాన్య ప్రజలు, రైతులు అబివృద్ధి చెందలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలతో రైతులు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటే నేడు టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుందని, రైతులకు ఎరువుల భారం కాకూడదని ఎకరానికి రెండు పంటలకు 8వేలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టి రైతు ప్రభుత్వంగా పేరుపొందిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్, సర్పంచ్ సత్యనారాయణ, రామారావ్, ఇంథియాజ్, రాయలింగు, గట్టయ్య ఉన్నారు.

టీఆర్ఎస్ సభలా ప్రజాభిప్రాయ సేకరణ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జిఎస్ నందు

కమాన్‌పూర్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా పర్యావరణ కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణ టీఆర్ఎస్ పార్టీ సభలా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జీఎస్ నందు, మండల అధ్యక్షుడు ఇనగంటి జగదీశ్వర్‌రావ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ప్రాజెక్ట్‌లు నిర్మాణం చేపడుతున్న ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాల్సి ఉండగా పెద్దపల్లిలో నిర్వహించడం ఏమిటని, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులపై దాడిచేస్తే పోలీసులకు కనిపించ లేదాఅని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టకుండా 300మంది కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. సమావేశంలో మల్యాల తిరుపతి, మల్యాల మహేష్, చల్లగొండ సంతోష్, కోలనర్సాగౌడ్, గుర్రాల లక్ష్మణ్, సానసురేష్ కుర్మ, లల్లూ, ఎండితాజ్ తదితరులు ఉన్నారు.

నేత్రదానంతో వెలుగులు నింపండి

రామగిరి: అవయవదానం చేసి అంధత్వంతో బాధపడే వారి జీవితాల్లో వెలుగులు నింపాలని సదాశాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ అన్నారు. జాతీయ పక్షోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఎమ్‌వీటీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 13 లక్షల మంది అంధత్వంతో బాధపడుతున్నారని, వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు హప్పిబాబు, వీరన్న, గుప్తా, యవకులు పాల్గొన్నారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

మంథనిరూరల్: సుందిళ్ల బ్యారేజీ నుంచి ఇసుక తరలిస్తున్న లారీలను సిరిపురం గ్రామస్థులు సోమవారం అడ్డుకున్నారు. వేబిల్లులపై రూట్ మ్యాప్‌నకు సంబంధించిన సమాచారం లేదని అడ్డుకోవడంతో ఆర్ఐ వెంకట్రాజం, సర్వేయర్ గణపతి గ్రామస్థులతో మాట్లాడి లారీలను పంపించారు.

సింగరేణిలో బహుజనుల ఐక్యతను చాటుదాం


గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రాజేశం

రామగిరి: రాబోయే సింగరేణి ఎన్నికల్లో బహుజనుల ఐక్యతను చాటాలని బహుజన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కామని రాజేశం పిలుపునిచ్చారు. సోమవారం ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీసీ-2లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులను జాతీయ సంఘాలు కాలరాస్తున్నాయన్నారు. 19 సంవత్సరాలుగా పెన్షన్ రివైజ్ చేయకపోవడం గుర్తింపు, జాతీయ సంఘాల వైఫల్యాలకు తార్కాణమని ఆరోపించారు. సమావేశంలో నాయకులు నూనేరాజేశం, కండెరాజన్నలు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



మంథనిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సర్పంచ్, ఎంపీపీ, ముత్తారంలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

మంథని: చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ ఏగోళపు కమల శంకర్‌గౌడ్, మంథని సర్పంచ్ పుట్ట శైలజ సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో సోమవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే పుట్ట మధు, రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌లు క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రీడల వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారన్నారు. క్రీడల నిర్వహణకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేయూత ఇస్తున్నామన్నారు. మండల, జోన్, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో జరిగే క్రీడోత్సవాల్లో ఈప్రాంత విద్యార్థులు విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి దొమ్మటి రవి, ఏగోళపు శంకర్ గౌడ్, ఆకుల కిరణ్, వేల్పుల గట్టయ్య, బండారి సమ్మయ్య, కొండ శంకర్‌లు పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌లో...

కమాన్‌పూర్ : క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్ అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అండర్14, 16 పోటీలను జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, గ్రామీణ క్రీడల్లో ప్రతిభకనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మండల స్థాయి క్రీడా పోటీలతోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంతం సత్యనారాయణ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ రహీం, ఉపసర్పంచ్ ఖలీమోద్దీన్, ఆడెపు రమేష్, ఎంఈవో సంపత్‌రావ్, ప్రధానోపాధ్యాయుడు రవిందర్, పీటీ సత్యనారాయణరెడ్డి తదితరులున్నారు.

ముత్తారంలో

ముత్తారం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఇందులో ఆడవి శ్రీరాంపూర్, ఓడెడ్, ముత్తారం, పోతారం, లక్కారం, ఖమ్మంపల్లి, కేజీబీవి, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రయ్య, హైమావతి, నిర్మళమేరి, రజిత, సునిత పాల్గొన్నారు.

11లోగా నీరందించకపోతే దీక్షకు సిద్ధం

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి కాలువల ద్వారా టూ టీఎంసీ నీటిని అందించాలని లేని పక్షంలో సెప్టెంబర్ 11న గ్రామంలోని చౌరస్తాలో నిరహార దీక్షకు పునుకుంటానని అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ మూగ మల్లీశ్వరీరాజగట్టు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత సంవత్సరం సాగు నీరు కావాలని ఎస్ఆర్ఎస్పీ కాలువ వెంట పాదయాత్ర చేశామన్నారు. ఫలితంగా ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారన్నారు. సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చెరువులకు నీరు రాక పంటలు సమృద్ధిగా పండడం లేదని, సమస్య పరిష్కరించకుంటే దీక్షకు దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో శేరు రాజయ్య, సోమిరెడ్డి రాజిరెడ్డి పుప్పల మహెందర్, బుపెల్లి మొగిలి, అరెల్ల ప్రకాష్‌లు పాల్గొన్నారు.

డిష్ యాజమాన్యం పై ఆర్డీవోకు ఫిర్యాదు

మంథని: మంథని గ్రామ పంచాయతీ పరిధిలో వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న డిష్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో బైరం పద్మయ్యకు సోమవారం ఫిర్యాదు చేసినట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండపాక సత్యప్రకాష్, నియోజకవర్గ ఇన్‌చార్జి బోగోజు శ్రీనివాస్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు బోయిని నారాయణలు తెలిపారు. చానెల్స్ క్లియర్‌గా రావడం లేదని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తే సెటప్ బాక్స్ పెట్టుకోవాలి, ఇది కేంద్ర ప్రభుత్వ ఆదేశమని తప్పుడు సమాచారం ఇస్తున్నాడని తెలిపారు. ఫిర్యాదు పై విచారణ జరిపించి డిష్ యాజవన్యం పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

కస్తూర్బాలో వసతులు కల్పించాలని వినతి

రామగిరి: మండలంలోని సెంటినరీకాలనీలో మంజూరైన కస్తూర్బా విద్యాలయంలో వసతులు కల్పించాలని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మోల్మూమూరి శ్రీనివాస్ సోమవారం ప్రజావాణిలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. వసతులు లేని కారణంగా ముత్తారం మండలంలోని విద్యాలయానికి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఆయన వెంట కట్టసంతోష్, తీగల శ్రీధర్, మేకల మారుతి పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

కమాన్‌పూర్ : రొంపికుంట, పేరపల్లి గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీలను సోమవారం నియమించినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు సజ్జనపు చొక్కయ్య, ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి ఒక ప్రకటనలో తెలిపారు. పేరపల్లి గ్రామ శాఖాఅధ్యక్షునిగా సీపల్లి పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నోజు శంకరయ్య, ఉపాధ్యక్షులుగా అజ్జోజు స్వామిలను నియమించినట్లు తెలిపారు. రొంపికుంట గ్రామ శాఖ అధ్యక్షునిగా తాటికొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నూతి పోచాలు, కోశాధికారిగా మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎనిమిది మందిని నియమించినట్లు తెలిపారు.

కేశనపల్లి వీఆర్‌వోగా శ్రీనివాస్

ముత్తారం: మండలంలోని కేశనపల్లి పంచాయతీ వీఆర్‌వోగా పనుగాని శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్ పుష్పలత తెలిపారు. ధర్మారం మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆమె తెలిపారు.

8 మంది బైండోవర్

కమాన్‌పూర్ : కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి, పేరపల్లి, కమాన్‌పూర్ గ్రామాలకు చెందిన 8మంది పాతనేరస్తులను సోమవారం తహసీల్దార్ రాజమణి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై మదుసూదన్‌రావ్ తెలిపారు.

ట్రాక్టర్ కిందపడి కొండచిలువ మృతి

రామగిరి: రామగిరి అతిథిగృహం ఆవరణలో సోమవారం ట్రాక్టర్ కిందపడి కొండ చిలువ మృతి చెందింది. అతిథిగృహం ఆవరణలో బ్లేడ్ ట్రాక్టర్‌తో చదును చేస్తుండగా ట్రాక్టర్ కిందపడి నలిగి మృతి చెందింది.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మంథని: మండలంలోని గద్దలపల్లికి చెందిన తోంబూరపు అనిల్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే పుట్ట మధు సోమవారం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడగా రూ.21వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఆన్‌లైన్‌లో

రైతు సమగ్ర సర్వే

శ్రీనివాస్, వ్యవసాయ విస్తీరణ అధికారి

రైతు సమగ్ర సర్వేను ఆన్‌లైన్ పొందుపర్చారా..?

మండలంలో నిర్వహించిన రైతు సమగ్ర సర్వేను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు 75 శాతం పూర్తి అయింది. సర్వేలో 10,187 దరఖాస్తులు రైతుల నుంచి రావడం జరిగింది.

వర్షాలు కురుస్తుంటే రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

పత్తి రైతులు ఎక్కువగా పంట రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాలు కరిసినప్పుడు పత్తి పంటకు ఎండు తెగులు సోకుతుంది. దీని నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి.

వరిపంటలో కాండం తొలుచు పురుగు నివారణ ఏం చేయాలి..?

వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణ కార్బన్‌ఫూర్వన్ 3జీ గులకలను ఎకరానికి 8 కిలోలు చల్లాలి. లేదా కోర్లోపైరిపాస్ లీటర్ నీటికి 2 ఎంఎం కలిపి పిచికారి చేయడం ద్వారా కాండం తొలుచు పురుగును నివారించ వచ్చు.

- మంథని

రైతును రాజుగా చేయాలనే సంకల్పంతోనే ముందుకు

- గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రైతు సమాఖ్యలు
- రామగుండం ఎమ్మెల్యే సత్యనారాయణ

గోదావరిఖని: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా చేయాలనే సంకల్పంతో ముందుకువెళుతూ వారికోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గౌతమినగర్‌లోని ఆయన నివాసంలో పాలకుర్తి, అంతర్గాం మండలాల టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ, అనుబంధల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో వివిధ సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చినట్టు రైతులకు లక్ష రూపాయాల రుణమాఫీ చేశారని, గృహాలకు కోతలేని విద్యుత్ సరఫరా, రైతులకు 24గంటల నిరంతర విద్యుత్ అందిస్తున్నారని, విత్తనాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేశారని, రెండు పంటలకు ఎకరానికి రూ.8వేలు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, భూముల అమ్మకాలు, కొనుగోలు, మ్యూటేషన్ తదితర విషయాల్లో ఇబ్బంది లేకుండా చేశారన్నారు. పండించిన పంటకు రైతే ధర నిర్ణయించడం, మార్కెటింగ్ విషయంలో దన్నుగా నిలిచారని ప్రశంసించారు.

దీనిలో భాగంగా గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి రైతుల సమాఖ్యలు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర సమాఖ్యలకు రూ.500కోట్ల గ్రాంట్‌గా ఇవ్వాలని సీఎం నిర్ణయించారన్నారు. గ్రామ సమాఖ్యల్లో 15మంది సభ్యులు, ఇందులో అన్నీ కులాల వారికి ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. ఒక్కో గ్రామం నుంచి సభ్యుడిగా 24మందితో మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య నుంచి 42మందితో రాష్ట్ర సమాఖ్య ఏర్పడుతుందన్నారు. వ్యవసాయశాఖ సమన్వయంతో ఈ సమాఖ్యలు పని చేస్తాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఎంపీపీ ఆడెపు రాజేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు కొదురుపాక పవన్, అంతర్గాం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు మాడ నారాయణరెడ్డి, రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మాజీ జెడ్‌పీటీసీ రాజలింగం, సర్పంచ్‌లు ఆముల శ్రీనివాస్, మల్లేశ్వరీ, శ్రీనివాస్, పద్మ, సుధాకర్, శశికళ, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, లతసత్యయ్య, లక్ష్మీపతి, పద్మశంకరయ్య, హైమావతి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ


హాజరైన మండలాల టీఆర్ఎస్ నాయకులు

పొలాల గట్లపై హరితహారం

- మొక్కలు నాటిన రైతులు



మొక్క నాటుతున్న అధికారులు

అంతర్గాం: రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ పరిధి మల్యాలపల్లి గ్రామ పొలాల గట్లపై కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్ ఆధ్వర్యంలో రామగుండం ఏఓ అలివేణి రైతులు హరితహారంలో సోమవారం 200మొక్కలు నాటారు. అనంతరం ఏఓ అలివేణి పంటల అధిక దిగుబడి, అనుసరించాలని విధానాలు, మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు భూపతిరెడ్డి, రైతులు నారాయణ, దాంక రాములు, రవి, ప్రసాద్, కోదాటి లింగయ్య పాల్గొన్నారు.

బాలికను పాఠశాలలో చేర్పించిన 'ఆప్తమిత్ర'

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని రమేష్‌నగర్‌కు చెందిన బడి బయట ఉన్న బాలికను సంగీతను ఆప్తమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చేర్పించారు. బాలిక తల్లి మరణించడంతో సంగీత బడికి దూరంగా ఉండడాన్ని గమనించి ఆప్తమిత్ర అధ్యక్షుడు మాతంగి కనకరాజ్ బాలిక పెదనాన్నకు కౌన్సెలింగ్ నిర్వహించి బాలికను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రత్యేకాధికారి వీ కవిత, అంతర్గాం ప్రత్యేకాధికారి ఎస్‌స్రవంతి, పాలకుర్తి ఇన్‌చార్జి సీహెచ్ స్వరూప పాల్గొన్నారు.

జీఎంలతో డైరెక్టర్(పా) వీడియో కాన్ఫరెన్స్


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జీఎం, అధికారులు

గోదావరిఖని: సింగరేణి డైరెక్టర్(పా) పవిత్రణ్‌కుమార్ సోమవారం సాయంత్రం సింగరేణి అన్నీ ఏరియాల జనరల్‌మేనేజర్లు, పర్సనల్ హెచ్‌ఓడీలు, సీనియర్ సెక్యూరిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సింగరేణిలో అక్టోబర్ 5న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికలపై సమీక్షించారు. సింగరేణిలో మూడు రీజియన్లుగా ఏర్పాటు చేసి రీజియన్‌కు ఒక జీఎంకు ఎన్నికల నిర్వహణ పర్యవేక్షించి కో ఆర్డినేటింగ్ చేయాలని సూచించారు. కొత్తగూడెం రీజియన్‌కు కేవీ రమణ మూర్తి, రామగుండం రీజియన్‌కు వీ విజయపాల్‌రెడ్డి, బెల్లంపల్లి రీజియన్‌కు రాఘవులును కో ఆర్డినేట్ చేయాలని పేర్కొన్నారు. ప్రతిగని, డిపార్ట్‌మెంట్ల వద్ద పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి ఎన్నికలు పూర్తి పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 జీఎం విజయపాల్ రెడ్డి, డీజీఎం(పర్సనల్) హనుమంతరావు, ఏజీఎం(ఐఈడీ) ప్రసాద్, సీనియర్‌సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

జేఎంఈటీలకు శిక్షణా తరగతులు


మాట్లాడుతున్న విజయబాబు

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ: ఈఏడాది నూతనంగా ఎంపికైన జేఎంఈటీ(జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీస్)లకు శిక్షణా తరగతులను స్థానిక వీటీసీలో జీఎం విజయబాబు ప్రారంభించారు.

ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. సింగరేణి భవిష్యత్తు యువత చేతుల్లో ఉన్నదన్నారు. సింగరేణిలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించాలని, సంస్థ తనదనే భావనతో పని చేస్తూ సిభివృద్ధికి పాటుపడాలని సూచించారు. 12 రోజుల శిక్షణాకాలంలో అంశాలను పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వీటీసీ ఏజంట్ కరుణాకర్, మేనేజర్ వినోద్‌తో పాటు వివిధ ఏరియా లకు చెందిన 32మంది జేఎంఈటీలు పాల్గొన్నారు.



శిక్షణా తరగతులకు హాజరైన ఇంజనీర్లు

శాకాంబరుడిగా విఘ్నేశ్వరుడు

- 125నైవేద్యాలతో నివేదన
- కొనసాగుతున్న పూజలు, అన్నదానాలు


125నైవేద్యాలతో పూజలు చేస్తున్న భక్తులు


పూజలు చేస్తున్న ఆర్‌టీసీ చైర్మన్ సత్యనారాయణ


భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

లక్ష్మీనగర్: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వినాయక నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో వివిధ మండపాల్లో విఘ్నేశ్వరుడు శాకాంబరుడిగా దర్శనమిచ్చారు. స్థానిక సప్తగిరికాలనీలోని వినాయక మండపంలో 125రకాల నైవేద్యాలతో గణపయ్యకు నివేదించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గోవర్ధనశాస్త్రి, సతీష్, నర్సింహులు, రాజశేఖర్, శ్రీనివాస్, జనార్ధన్, సురేష్, రము పాల్గొన్నారు. అలాగే స్థానిక లక్ష్మీనగర్‌లోని మహారాష్ట్ర వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా అడ్డగుంటపల్లి, మారుతీనగర్, అశోక్‌నగర్, కళ్యాణ్‌నగర్‌లలో ఏర్పాటు చేసిన మండపాల్లోని వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. చైర్మన్‌తో పాటు టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, నాయకులు రత్నాకర్, సీహెచ్ మొగిలి, గుంపుల ఓదెలు, కోట రవి, బిక్షపతి, దుబాసి మల్లేష్‌,అజీం, సదానందం, శ్యామ్, మల్లేష్, శంకర్ ఉన్నారు. స్థానిక గాంధీనగర్‌లోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కుంకుమపూజలు చేశారు. జెడ్‌పీటీసీ కందుల సంధ్యారాణి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. నాయకులు విజయానంద్, మధునయ్య, దేవయ్య, రవి, కందుల పోచం, సదానందం, ఉదయ్, అశోక్ పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

పెద్దపల్లిటౌన్	98493 53071	కాల్వశ్రీరాంపూర్	99891 70241
పెద్దపల్లి క్లస్టర్	99632 42525	జూలపల్లి	94419 25691
సుల్తానాబాద్	98498 93720	ఎలిగేడు	97016 71310
ఓదెల	99890 75173	కలెక్టరేట్	83328 55866
		ధర్మారం	94408 69768

ఆంధ్రజ్యోతి
5★
మంగళవారం 29 ఆగస్టు 2017

గొర్లకాపర్లకు ప్రభుత్వ భూమిని కేటాయించాలి


ఓదెలలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న యాదవ సంఘం సభ్యులు

ఓదెల : మండలంలోని హరిపురం, కొలనూర్ శివారులోని ప్రభుత్వ భూమిని గొర్రెలకు మేత కోసం కేటాయించాలని యాదవ సంఘం, గొర్రెకాపరుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ గుట్టతోపాటు మొండోని గుట్ట, ధనగుట్టల మధ్య ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇన్నాళ్లుగా గొర్రెలు, మేకలను మేపుకుంటు బతికామని, ప్రస్తుతం హరితహారంలో మొక్కలు నాటడం వల్ల గొర్రెలకు మేత లేకుండా పోతుందని పేర్కొన్నారు. అలాగే ఆ భూముల్లో మొక్కలు నాటకుండా ఉండాలని, తమ పరిస్థితిని పరిశీలించి జీవనోపాధిని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమ్ముల భిక్షపతియాదవ్, గుండేటి కిష్టస్వామి, గుండేటి మహేందర్, పంది మల్లేష్, బొమ్మ మహేశ్, బొమ్మ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం ఇప్పించాలి..

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని కళాకారులకు భవనం నిర్మించేందుకు స్థలం ఇప్పించాలని కోరుతూ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, జిల్లా ఇన్‌చార్జి దొడ్ల మల్లయ్య సోమవారం తహసీల్దార్ రాంమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, జడ్పీటీసీ లంక సదయ్యకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ ఇబ్బందులను తెలిపారు. కాగా భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం ఇప్పించేందుకు సహకారం అందిస్తామని ఎంపీపీ, జడ్పీటీసీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు గోపగోని చంద్రమౌళి, కళాకారులు రాజయ్య, కృష్ణయాదవ్, సదయ్య, రాజమల్లు, శ్రీనివాస్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'


మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

సుల్తానాబాద్ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆయన సోమవారం సుల్తానాబాద్‌లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంగోని అనిల్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో రామగుండం, కరీంనగర్‌లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మూడేళ్ల కావస్తున్నా ఎందుకు స్పందించడం లేదన్నారు. దొడ్డిదారిలో సిద్దిపేటకు మెడికల్ కళాశాలను తరలించిందని, దీనిపై ఎంపీ బాల్క సుమన్ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశంలో సర్పంచ్ అన్నయ్యగౌడ్, పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పెద్దపల్లి : కరీంనగర్‌లోని సాయి మానేరు పాఠశాలలో ఇటీవల జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో ధర్మారం మండలం పత్తిపాక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 13మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వచ్చే నెల 1 నుంచి 3వరకు సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు బి.సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం వీఎం షేక్, సర్పంచ్ జ్యోతి, ఎస్ఎంసీ ఛైర్మన్ కోహెడ మధుకర్ తదితరులు అభినందించారు.

నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూ

ఓదెల : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్తయ్య తెలిపారు. కొలనూర్ బ్యాంకు పరిధిలోని దరఖాస్తుదారులకు ఉదయం 11 గంటలకు, కేడీసీసీ బ్యాంకు పరిధిలోని దరఖాస్తుదారులకు మధ్యాహ్నం 12 గంటలకు, పొత్కపల్లి ఆంధ్రా బ్యాంకు పరిధిలోని వారికి మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటర్వ్యూ ఉంటుందన్నారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో దరఖాస్తుదారులు హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారు.

పొలం గట్లపై టేకు మొక్కలు నాటాలి

కాల్వశ్రీరాంపూర్ : రైతులు తమ పొలం గట్ల వెంబడి టేకుమొక్కలు నాటుకోవాలని ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ అన్నారు. హరితహారంలో భాగంగా మండల కేంద్రంలోని రైతుల పంట పొలం గట్లవెంబడి టేకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచ్ మాదాసి సతీష్, ఎంపీటీసీ పొట్యాల మొండయ్య, వ్యవసాయ అధికారి కమలాకర్, ఏపీఓ మంజుల తదితరులు పాల్గొన్నారు.


టేకు మొక్కలు పెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇంటర్వ్యూ



రైతుల సంక్షేమానికి కృషి

శ్రీనివాస్‌రావు, తహసీల్దార్, ఓదెల

రైతుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

బ్యాంకుల్లో రుణాల కోసం రెవెన్యూ రికార్డుల సమస్యలుంటే మేనేజర్లతో మాట్లాడి రైతులకు రుణాలు అందేవిధంగా చూస్తున్నాం. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం. ఆర్ఓఆర్ కోసం 5000 మేరకు దరఖాస్తులు అందాయి. వీటిలో 1572 దరఖాస్తులను ఆమోదించి 890 మేర సమస్యలను పరిష్కరించాము.

రైతుల భూముల వివరాలు కంప్యూటరీకరణ పూర్తయ్యిందా?

భూముల ప్రక్షాళనలో భాగంగా రికార్డులను సరి చేస్తున్నాము. ఇప్పటికి రికార్డుల్లో 14,752 తప్పులను గుర్తించి 4,669 తప్పులను సరి చేశాం.

ఎఫ్ఎస్‌సీ కార్డుల పంపిణీ ఎప్పుడు పూర్తిచేస్తారు?

గ్రామాల ప్రజల ఆధార్ కార్డులతో ఎఫ్ఎస్‌సీ అనుసంధానం పూర్తి అయ్యింది. వెసులుబాటుతో అందజేస్తాము. రేషన్ షాపు నుంచి మరో షాపుకు ఎఫ్ఎస్‌సీ కార్డు బదిలీ విషయంలో వెబ్ సైట్ ప్రారంభం కాగానే అందజేసిన దరఖాస్తులను పరిష్కారిస్తాం.

- ఓదెల

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

జూలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఎర్రోల్ల రాములు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసి, ప్రస్తుతం దానిని మరిచిపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కంకణాల జ్యోతిబసు, సంకెండ్ల నర్సయ్య, రేచవేని మల్లేశం, మెండె రాజన్న, మంద తిరుపతి, ఆసెంపల్లి లచ్చయ్య, వేల్పుల రాంమూర్తి, మల్లారపు హన్మంతు, తమ్మడవేని మల్లేశం, పడాల నర్సింగం, దొడ్డ రాజయ్య, సతీష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎలిగేడు : పేదల కోసం మంజూరైన డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే నిర్మించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆశాడపు వెంకటేశ్ సోమవారం తహసీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ లబ్ధిదారులను ఎంపిక చేసి ఏళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్థలాలను గుర్తించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీధర్‌బాబు, అనిల్, రాజు, అజయ్, రాజశేఖర్, జాని, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదుపై విచారణ

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రానికి చెందిన కస్తూరి రాకేష్, పందిల్ల గ్రామానికి చెందిన ఒక యువతిని కులం పేరుతో దూషించగా ఇటీవల స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయ్యింది. ఈ విషయంపై ఏసీపీ సింధూశర్మ పందిల్ల గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ చేపట్టారు. ఏసీపీ వెంట ఎస్ఐ షేక్‌జానీపాషా తదితరులు ఉన్నారు.

విద్యా ప్రగతిపై సమీక్ష

ఎలిగేడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యా ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలోని విద్యార్థులకు చదవడం, రాయడం చతుర్విధ ప్రక్రియలపై ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందజేశారు. తరగతి గదుల్లో బోధించే పలు అంశాలపై వివరించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 30, 31 తేదీల్లో ఉన్నత పాఠశాల స్థాయిలోని ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంఈఓ కవిత, ఇన్‌చార్జి హెచ్ఎం దామోదర్, సీఆర్‌పీలు లక్ష్మీనారాయణ, శ్వేత, యూసఫ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ టన్నెల్ పనుల పరిశీలన

పెద్దపల్లి: ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎత్తిపోతల పథకానికి అనుబంధంగా నిర్మిస్తున్న అండర్ టన్నెల్ 6,7ప్యాకేజీ పనులను సోమవారం క్వాలిటీ సీఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. టన్నెల్ సిమెంట్ లైనింగ్ నిర్మాణ పనులను ఆయనతోపాటు సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ధర్మారం మండలంలోని మేడారంలో గల రిజర్వాయర్ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఈ శ్రీనివాస్, డీఈఈ రాంశ్రీనివాస్, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎస్ఈ వెంకటరాములు, ఈఈ నూనె శ్రీధర్, డీఈఈ నర్సింగారావు, ఏఈఈలు ఉన్నారు.

సినిమా గ్రాఫ్

సంగీత -అర్జున్‌రెడ్డి
శ్రీనివాస- లై

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కలెక్టరేట్ : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని, సంబంధిత అధికారులకు వెంటనే పంపి వాటి పరిష్కారానికి పాటుపడాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి 80 వినతులను స్వీకరించారు. ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం ఉండేదని దానిని వమ్ము చేయకుండా అధికారులు పని చేయాలని పేర్కొన్నారు. ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇచ్చినా స్పందిస్తలేరు

- లంక లక్ష్మి, చీమలపేట



నా భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయ్యింది. ఆరు సార్లు మండల ఆఫీసులో పించన్ మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చినా కూడా పించన్ ఇస్తలేరు. పించన్ మంజూరు చేయండి.

పించన్ మంజూరు చేయండి

- ఎరువ కళ్యాణి, మంథని



నా భర్త చనిపోయాడు. నాకు వితంతు పించన్ మంజూరు చేయాలని అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండాపోయింది. నాకు చిన్న పాప ఉంది. పించన్ డబ్బులు వస్తే కష్టాలు తీరుతాయి. కలెక్టర్ కనుకరించి పించన్ మంజూరు చేయాలి.

సుల్తాన్‌పూర్ వీఆర్వోపై ఫిర్యాదు

ఎలిగేడు: సుల్తాన్‌పూర్, నర్సాపూర్, శివపల్లి వీఆర్వోగా పనిచేస్తున్న తిరుపతిపై సోమవారం పలువురు రైతులు ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. మూడు గ్రామాల్లో వీఆర్వోగా పని చేస్తూ పలు అవినీతి, అక్రమాలకు పాల్పడతూ రైతులపట్ల దురుసుగా ప్రవరిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు సంబంధించిన ఆర్‌ఓఆర్ ఆన్‌లైన్ పహణి, ఆన్‌లైన్ 1బి, జమాబందీ అమలు కోసం రైతుల వద్ద నుంచి పెద్దమొత్తం డబ్బులు తీసుకొని పనిచేయడం లేదన్నారు. వెంటనే వీఆర్వో అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రైతుల పక్షాన పోరాటం చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లి టౌన్ : రైతుల పక్షాన పోరాటం చేసేందుకు అన్ని మండలాలకు ఇన్‌చార్జిలను నియమించినట్లు కిసాన్‌మోర్చా జిల్లా ఇన్‌చార్జి కందుల శ్రీనివాస్‌రెడి, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కిసాన్‌మోర్చా జిల్లా పదాధికారుల సమావేశం సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగింది. కందుల శ్రీనివాస్‌రెడి, కాసర్ల జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆందోళనలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యాచరణపై దీశా నిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో కర్రె సంజీవ్‌రెడ్డి, మేడవేని శ్రీనివాస్, పల్లె సదానం, కందుల సురేందర్, గడ్డం మహిపాల్‌రెడ్డి, రేమిడి వెంకట్‌రెడ్డి, కల్వల శ్రీనివాస్‌రెడ్డి, సిగురి విద్యాసాగర్, మర్రి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగు చేస్తేనే సాయం

- 9 లోగా రైతు సమన్వయ సమితిల ఏర్పాటు
- 10 నుంచి 14 వరకు రైతు సదస్సులు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి పంటలు సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం కింద 4 వేల రూపాయలు ఇచ్చేందుకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు రోడ్‌మ్యాప్ ఖరారు చేయడంతో మార్గదర్శకాలను విడుదల చేసింది. పంటలు సాగు చేసే వారికే పెట్టుబడి సాయాన్ని అందజేస్తామని, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల యజమానులకు. వ్యవసాయేతర భూములు కలిగిన వారికి, వివాదాస్పద భూములు కలిగిన వారికి సాయం ఇవ్వబోమని ప్రభుత్వం ప్రకటించింది.

అయితే కౌలు రైతుల గురించి స్పష్టత ఇవ్వలేదు. గ్రామ రైతు సమ న్వయం సమితుల్లో పట్టాభూమి ఉండి, స్థానికులకే సభ్యులుగా చేర్చుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొనడంతో కౌలు రైతులకు ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం దక్కే అవకాశాలు కనబడడం లేదు. దీంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో గల భూస్వాములు గ్రామాలు విడిచి పట్టణాల్లో నివాసం ఉంటున్న వాళ్లు, ఉద్యోగులు తమకు గల భూములను కౌలు ఇస్తుండడంతో కౌలు రైతులు పంటలు పండిస్తున్నారు. గ్రామాల్లో ఉండే భూముల్లో 30 శాతం వరకు కౌలు రైతులే సాగు చేస్తున్నారు. సదరు రైతులు బ్యాంకులు ఇచ్చే పంట రుణాలకు, ప్రభుత్వం ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీకి నోచుకోవడం లేదు. తాజాగా ప్రభుత్వం వచ్చే ఏడాది పంటలకు పెట్టుబడుల కోసం ఎకరానికి 4 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా పట్టా రైతులకే ఇస్తామని ప్రకటించడంతో కౌలు రైతులు నిరాశకు గురవుతున్నారు.

పెట్టుబడి సాయం అమలుకు రైతు సమితిలే కీలకం..

వచ్చే సీజన్ నుంచి ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం పథకం అమలుకు రైతు సమితిలే కీలకం కానున్నాయి. గ్రామ స్థాయిలో 15 మందితో రైతు సమన్వయ సమితిని ఏర్పాటు చేయనున్నారు. పట్టాలు కలిగిన ఉన్న వారంతా ఇందులో సభ్యులుగా ఉంటారు. సమితిలో 15 మందిని ప్రభుత్వమే నియమిస్తుంది. ఇందులో అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించనున్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఈ సమితికి ఒకరు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. రెవెన్యూ గ్రామాల వారీగా సమితులను ఏర్పాటు చేస్తారు. జిల్లాలో 215 రెవెన్యూ గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. మండల, జిల్లా స్థాయి సమితిల్లో 24 మంది, రాష్ట్ర స్థాయిలో 42 మందిని నియమించనున్నారు. వీటి నిర్వహణకు వ్యవసాయ శాఖాధికారులు నోడల్ అధికారులుగా నియమించనున్నారు. గ్రామ సమితిల ద్వారానే పెట్టుబడి సాయాన్ని అందించనున్నారు. వీటి ద్వారా క్రాప్ కాలనీల అమలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో 500 కోట్ల రూపాయల నిధిని ఏర్పాటు చేశారు. వచ్చే నెల 9వ తేదీ వరకు సమితిలను నియమించాలని, 10 నుంచి 14వ తేదీ వరకు రైతు సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.

రంగంలోకి దిగిన మంత్రి, ఎమ్మెల్యేలు..

రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం మంత్రులు, ఎమ్మెల్యేలకు అప్పగించింది. ఈ నెల 26న సీఎం కేసీఆర్ అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో విస్తృతంగా తిరగాలని, కమిటీలను నియమించాలని, అవసరమైతే ఆయా గ్రామాల్లోనే బస చేయాలని ఆదేశించారు. డిసెంబర్ వరకు భూముల రికార్డులను సవరిస్తామని, అప్పటి వరకు నియోజకవర్గాలకే పరిమితం కావాలన్నారు. రైతు సమన్వయ సమితిల ఏర్పాటు బాధ్యతను జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఈటెల రాజేందర్‌కు అప్పగించారు. దీంతో ఆయన సోమవారం సాయంత్రం పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రైతులతో సమావేశం నిర్వహించారు.

మహిళల భద్రతకు పటిష్ట చర్యలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, అధికారులు

పెద్దపల్లి కల్చరల్ : మహిళల భద్రతకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతున్నదని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా హెల్ప్ లైన్ 181 పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా రక్షణకు అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగానే షీ టీంలు ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడు గృహహింస, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, ఆడపిల్లల అక్రమ రవాణాలు లాంటివి నివారించుటకు ఈ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామన్నారు. ఆపదలో ఉన్న మహిళలు 181కు ఫోన్ చేయాలన్నాడు. ఈ పోస్టర్‌ను అన్ని శాఖల అధికారులు జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు.

అనంతరం పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆర్గనేజర్ ములా విజయారెడ్డి మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చేపడుతుందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు 181 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే సంబంధిత సిబ్బంది తగు చర్యలు తీసుకుంటారన్నారు. మహిళల రక్షణకు ఇలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభిప్రాయం చెబితే అరెస్టు చేయించారు



మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి టౌన్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై అభిప్రాయం చెప్పినందుకు టీఆర్‌ఎస్ కార్యకర్తలు దాడులు చేసి అరెస్టు చేయించారని యువజన కాంగ్రెస్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కడార్ల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఐబి అతిథిగృహంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభిప్రాయ సేకరణలో టీఆర్‌ఎస్ నాయకులే మాట్లాడారన్నారు. ఉప్పట్ల శ్రీనివాస్ అనే భూనిర్వాసితుడు తన అభిప్రాయం చెపుతుండగానే టీఆర్‌ఎస్ నాయకులు దాడికి దిగడం హేయమైన చర్య అన్నారు. అలాగే నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు మరో 300 మంది కార్యకర్తలు, రైతులపై కేసులు పెట్టించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. జయదేవ్, రావుల సురేందర్, తాజ్, కనుకుంట్ల సదానందం, నర్ర రవి, గరిగే శంకర్, రమేష్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

కలెక్టరేట్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు సదాశివ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమక్షంలో సెప్టెంబర్ 1న సామూహిక సెలవు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సదాశివ మాట్లాడతూ సెప్టెంబర్ 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సెప్టెంబర్ 1న అందరు ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు సంపత్‌కుమార్, వీఆర్వో అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టం మల్లేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు సారయ్య, మధు, సదానందం, పోచయ్య, రాజిరెడ్డి, కనుకయ్య పాల్గొన్నారు.

టీ మాస్ ఫోరం ఆవిర్భావ సదస్సు విజయవంతం చేయాలి

కలెక్టరేట్: గోదావరిఖని బృందావన్ గార్డెన్‌లో సెప్టెంబర్ 7న జరిగే జిల్లా టీమాస్ ఫోరం ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని టీ మాస్ ఫోరం జిల్లా కోకన్వీనర్ వేల్పుల కుమారస్వామి అన్నారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో టీమాస్ ఫోరం ఆవిర్భావ సదస్సు కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. దానిని ప్రశ్నించే గొంతులను నొక్కడం, ఉద్యోగుల పోరాటాలను ఉక్కుపాదంతో కేసీఆర్ ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా టీమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గద్దర్, విమలక్క, తమ్మినేని వీరభద్రం, జాన్‌వెస్లీ, కంచె అయిలయ్య, భిక్షమయ్య, విశ్వేశ్వర్‌రావు, జేబీ రాజు, అద్దంకి దయాకర్, పాపయ్యమాదిగ, నాగయ్య పాల్గొంటారని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా పంపించాలి

పెద్దపల్లి కల్చరల్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనునట్లు డీఈఓ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఎంఈఓలు మండలాల వారీగా ప్రతి క్యాడర్ నుంచి ఒక్కో ఉపాధ్యాయుడిని ఎంపిక చేసిన లిస్ట్‌ను ఈ నెల 31లోగా డీఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	86.00	95.00
విత్‌స్కిన్	136.00	140.00
స్కిన్‌లెస్	170.00	170.00
బోన్‌లెస్	300.00	350.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

ప్రతి గ్రామం అంకాపూర్‌గా ఎదగాలి

● రూ. 6500 కోట్లతో పంట రుణాలకు నిధి ఏర్పాటు ● రైతు అవగాహన సదస్సులో మంత్రి ఈటల రాజేందర్



మంత్రి ఈటల, ఎంపీ సుమన్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రైతులు అనాథలు కాదని, సంఘాలుగా ఏర్పడి శాసించే స్థాయికి చేరాలని, ప్రతి గ్రామం అంకాపూర్‌గా ఎదగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు అవగాహన సదస్సుకు హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రైతు సంక్షేమంకోసం పాటుపడుతున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. గడిచిన రబీ సీజన్‌లో రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 8 వేల కోట్ల రూపాయల విలువలైన 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో డబ్బులు చెల్లించామన్నారు. రైతులు ఒక సంఘంగా ఏర్పడి తాము పండించిన పంటను గిట్టుబాటు ధరలకు పంట ఉత్పత్తులను అమ్ముకుని ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకు సీఎం కేసీఆర్ రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని సంకల్పించాలన్నారు. 15 మందితో గ్రామ సంఘం, 24 మందితో మండల, జిల్లా సంఘం, 42 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటవుతుందన్నారు. గిట్టుబాటు ధరలు పొందేందుకు 500 కోట్లతో నిధి ఏర్పాటు చేశామని, రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు 6,500 కోట్ల నిధులను రాష్ట్ర కమిటీ ప్రభుత్వం కార్పస్ ఫండ్‌గా ఇవ్వనుందన్నారు. టీఆర్ఎస్ పార్టీ రైతుల కోసం ఏమీ చేయడం లేదంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు చిల్లరగా మాట్లాడుతున్నారని, మాది అలాంటి గుణం కాదన్నారు. 2018 జూన్ నాటికి పాత కరీంనగర్ జిల్లా వాటర్ హబ్‌గా, సీడ్, రైస్‌బౌల్ ఆఫ్ తెలంగాణగా మారబోతున్నాయని అన్నారు. రెండు పంటలకు నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు.

మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు కళ

పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా చేస్తున్నాడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విధ్వంసాన్ని పొగొట్టేందుకు సీఎం కేసీఆర్ పరితపిస్తున్నారన్నారు. రైతుల కోసం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేశామని, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, 1700 కోట్ల రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ నేతలు ఏడుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డి తామేదో చేసినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. ఎస్సారెస్పీని ప్రత్యేక శ్రద్ధతో కట్టలేదని మాజీ ప్రధాని దేశంలో పలు ప్రాజెక్టులు కట్టే క్రమంలో ఇక్కడ నిర్మించారే తప్ప ప్రత్యేకంగా కట్టలేదన్నారు. ఎస్సారెస్పీ ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ వంటి ప్రాజెక్టులను కడితే చూస్తూ ఊరుకున్నారన్నారు. జూన్ 1 నుంచి ఆగస్టు 15 వరకు కురిసిన వర్షాల వల్ల గోదావరి గుండా 200 టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయని, ఎస్సారెస్పీలోకి 25 టీఎంసీల నీళ్లు కూడా రాలేదన్నారు. ఎస్సారెస్పీకి నీళ్లు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఈ క్రమంలో దానికి జీవం పోసేందుకు సీఎం కేసీఆర్‌లా ఎప్పుడైనా ఆలోచించారా అని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపడితే మాజీ మంత్రి శ్రీధర్‌బాబు ఒక గుండాగా ప్రవర్తించారని ఆయన అన్నారు. రామగుండంను ఇండస్ట్రీస్ సిటీగా తీర్చిదిద్దుతామని, త్వరలోనే 6500 కోట్లతో ఒక పరిశ్రమను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడులకు ఎకరానికి నాలుగు వేల రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మకమని రైతులంతా సంఘటితంగా ముందుకు సాగాలన్నారు.

రైతు సమన్వయ సమితుల ఏర్పాటుతో రైతుల బతుకులు బాగు..

అంతకు ముందు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సమన్వయ సమితిల ఏర్పాటుతో రైతుల బతుకులు బాగు పడతాయన్నారు. గ్రామాల్లో రైతు వికాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి పంట పెట్టుబడుల కింద 4 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో, ఎస్సారెస్పీ పునరుజ్జీవనం జరిగి ఈ ప్రాంతానికి రెండు పంటలకు నీళ్లు వస్తాయన్నారు. పెద్దపల్లి అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్సీ భానుప్రసాదరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతులకు ఎకరానికి 4 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ చైర్మన్ డాక్టర్ రాకేష్ కుమార్, ఐసీడీఎస్ సమన్వయకర్త మూల విజయారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, జడ్పీటీసీ లంక సదయ్య, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని విద్యార్థి దుర్మరణం

● పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదం
● న్యాయం చేయాలంటూ గ్రామస్థుల ధర్నా



కుమార్ మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

పాలకుర్తి: పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామ బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రోడ్డు ప్రమాదంలో విద్యార్థి అక్కడిక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. సోమవారం ఉదయం 8.30గంటలకు జరిగిన ఈ సంఘటనతో వెంటనే పెద్దఎత్తున గ్రామస్థులు చేరుకున్నారు. దాదాపు ఎనిమిది గంటల పాటు శవంతో ఆందోళనకు దిగారు. దీంతో రాకపోకలకు పూర్తి అంతరాయం కలిగింది. ధర్మారం ఎక్స్ రోడ్డు నుంచి కుక్కలగూడూరుకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఈ ప్రమాదం జరుగడం, బాధితులు ఆందోళనకు దిగడంతో వాహనాలన్నీ బసంత్‌నగర్ మీదుగా తరలించారు. సంఘటన వివరాలు...

కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇతవేని కుమార్ (16) పెద్దపల్లి సింధూరు కళాశాలలో ఐటీఐ చదువుతున్నాడు. కుమార్ తండ్రి ఉపాధి కోసం దుబాయ్‌కి వెళ్లాడు. రోజువారిగా కుమార్ సోమవారం ఉదయం కూడా ఐటీఐకి వెళ్లేందుకు కొత్తపల్లి గ్రామం నుంచి కాలినడకన ప్రధాన రోడ్డు వరకు చేరుకుని బస్టాండ్‌లో నిల్చున్నాడు. అదే సమయంలో గ్రామానికి చెందిన గోలాడ లింగయ్య బైక్(టీఎస్ 02 ఈజే 3079)పై పెద్దపల్లికి వెళుతుండడంతో తాను కూడా వస్తానని కుమార్ లిఫ్ట్ అడిగాడు. ఇద్దరు కలిసి బైక్‌పై కొద్ది దూరం వెళ్లగానే మారేడుపల్లికి చెందిన నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీటిప్పర్(ఏపీ26 ఏ 1172) ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. కుమార్ తలపై నుంచి, లింగయ్య చేతిపై నుంచి లారీ వెళ్లడంతో కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. లింగయ్య తీవ్రగా యాలపాయ్యాడు. ఈ విషయం గ్రామస్థులకు, కుటుంబ సభ్యులకు తెలియగానే పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మొదట గుర్తు తెలియని వాహనంగా పోలీసులు భావించారు. అయితే పోలీసులు ప్రమాదంపై వాహనాల తనిఖీ చేయడంతో నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీగా గుర్తించారు. సంఘటనపై ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి 8గంటల నుంచి వర్షంలో తడుస్తూ సాయంత్రం 5 వరకు ఆందోళన చేపట్టారు. ధర్మారం ఎస్ఐ బాబురావు, పెద్దపల్లి ఎస్ఐ జగదీశ్‌లు బాధిత కుటుంబ సభ్యులను సముదాయించినా వినకుండా ఆందోళన కొనసాగించారు. చివరికి మృతదేహాన్ని పోస్టుమార్టం చేసేందుకు మార్చురీకి తరలించి నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టు వారిని పిలిపించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు చేసిన ఆందోళనకు ప్రజా ప్రతినిధులు, నాయకులు మద్దతు ప్రకటించారు. కుమార్ కుటుంబానికి, గాయపడిన లింగయ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈసాలతక్కళ్లపల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, జయ్యారం సర్పంచ్ గంగాధరి రమేష్, కన్నాల సర్పంచ్ సూర సునీతసమ్మయ్య, బీజేపీ నాయకుడు కౌశిక హరి, అయోధ్యసింగ్, కమాన్‌పూర్ జడ్పీటీసీ సంపత్ తదితరులు మద్దతు తెలిపారు. కుమార్ మృతదేహాన్ని పెద్దపల్లి మార్చురీలో భద్రపరిచారు. మంగళవారం కుటుంబ సభ్యులు ఇచ్చే ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుంటామని బసంత్‌నగర్ పోలీసులు తెలిపారు. కుమారుడు మృతి చెందిన సమాచారం మేరకు దుబాయ్ నుంచి బయలుదేరాడు. మృతుడి తండ్రి వచ్చేంత వరకు మృతదేహాన్ని మార్చురీలో ఉంచనున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆరు వారాల్లో తేల్చండి

చెన్నమనేని పౌరసత్వంపై కేంద్ర హోంశాఖకు సుప్రీంకోర్టు ఆదేశం

వేములవాడ : వేములవాడ శాసనసభ్యుడు చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదంపై ఆరు వారాల్లో తుది నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు కేంద్ర హోం శాఖను ఆదేశించింది. తప్పుడు ధృవీకరణ పత్రాలతో చెన్నమనేని రమేశ్ భారతదేశ పౌరసత్వం పొందాడని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ 2009 జూన్‌లో కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేయడంతో ప్రారంభమైన ఈ కేసు ఎనిమిదేళ్ల కాలంలో వివిధ మలుపులు తిరిగింది. ఏళ్లుగా నానుతూ వస్తున్న ఈ కేసుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 2016 ఆగస్టు 11న విచారణ జరిపి చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై మూడు నెలల్లోగా తమ నిర్ణయాన్ని హైదరాబాద్‌లోని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. అయితే తమకు మరింత గడువు కావాలని కేంద్ర హోంశాఖ కోరడంతో సుప్రీం కోర్టు అంగీకరించింది. అయితే ఈ గడువు కూడా పూర్తయినా కేంద్ర హోంశాఖ నుంచి స్పందన లేకపోవడంతో ఆది శ్రీనివాస్ మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ద్విసభ్య దర్మాసనం సోమవారం విచారణ జరిపి వచ్చే ఆరు వారాలలో చెన్నమనేని పౌరసత్వ వివాదంపై తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో కదలిక లేకుండా ఉండిపోయిన ఈ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చినట్లయింది.

వరకట్నం వేధింపుల్లో కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లికి చెందిన పెద్దమైసన్నగారి షార్వాణి తనను భర్త అశోక్ అదనంగా కట్నం తీసుకరమ్మంటూ వేధింపులకు గురిచేస్తున్నాడని పిర్యాదు రాగా భర్త అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. షార్వాణికి 14 ఏళ్ల క్రితం వివాహమైంది. అశోక్ గొల్లపల్లికి ఇల్లరికం వచ్చాడు. కొంత కాలంగా తన భర్త తనను అదనంగా రూ. 10 లక్షలు కట్నం తీసుకరమ్మని వేధించడంతో పాటు పీకలదాకా మద్యం తాగి చంపుతానని కత్తితో బెదిరించినట్లు బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గుండారపు గాలవ్వ (60) అనే వృద్ధురాలు అనారోగ్యం భరించలేక సోమవారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గాలవ్వ నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. అంతే కాకుండా తన భర్త వెంకట్‌రెడ్డి సైతం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు వేణు పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కల్తీ ఆహార పదార్థాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

● తయారీ చేసిన పదార్థాల సీజ్
● పోలీసుల అదుపులో నిర్వాహకుడు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలు, మసాలల తయారీ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు కొనసాగిస్తున్నారు. సోమవారం పట్టణంలోని తారకరామానగర్ ప్రాంతంలోని కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంలపై టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జ్ ఉపేందర్, టౌన్ ఎస్సై శేఖర్‌ల ఆధ్వర్యంలో దాడులు చేశారు. గణేష్‌నగర్‌కు చెందిన వడ్డెపల్లి రాజేశం అనే వ్యక్త కొద్ది రోజులుగా తారకరామానగర్‌లో గది అద్దెకు తీసుకుని అల్లం, వెల్లుల్లి పెస్టులతో పాటు గరం మసాల, కొబ్బరిపోడిలను తయారీ చేస్తూ పట్టణంలోని దుకాణాల్లో విక్రయిస్తుంటాడు. ఇటీవల శాంతినగర్‌లోని మసాల తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కల్తీ మసాలలను తయారీ చేసి ఓర్జీనల్ కవర్లలో ప్యాక్ చేసి విక్రయిస్తుండగా గుర్తించి సీజ్ చేసిన విషయం తెలిసిందే. సోమవారం తారకరామానగర్‌లో మరో ఆహార పదార్థాల తయారీ కేంద్రాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా తయారు చేస్తూ విక్రయిస్తున్నాడని సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, పోలీసులు ఆ కేంద్రాన్ని గుర్తించి దాడులు చేశారు. తయారీ కేంద్రంలో 3క్వింటాళ్ల అల్లం, వెల్లుల్లి పెస్టుతో పాటు ధన్యాలు, కొబ్బరిపోడి నిల్వలను స్వాధీనం చేసుకోని నిర్వాహకుడు రాజేశంను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి సోమవారం రాత్రి తహసీల్దార్ రాజు ఎదుట బైండోవర్ చేశారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ నిందితుడి అరెస్టు

గణేశ్‌నగర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలానికి చెందిన శనిగరం రమేశ్‌ను ట్రాన్స్‌కో సీఐ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐలు పీవీచారి, బి పర్శరాములు, పీసీ రవి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 25న శనిగరం రమేశ్ తన ఇంటికి మీటర్ లేకుండా విద్యుత్‌ను నేరుగా తీగలకు వైర్లు తగిలించి వాడుకుంటూ పట్టుబడడంతో మొదటి తప్పుగా భావించి కేసు నమోదు చేసి జరిమాన విధించినట్లు తెలిపారు.

ఈ నెల 26న మరల నిందితుడి ఇంటిని తనిఖీ చేయగా విద్యుత్‌ను వాడుకుంటూ పట్టుబడినట్లు ప్రకటనలో తెలిపారు. దీంతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

నిధులు లేవు.. విధులూ లేవు...

● నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

కరీంనగర్ టౌన్: నిధులు... విధులు లేక జిల్లా పరిషత్ నానాటికి నిర్వీర్యమవుతున్నది. జడ్పీటీసీలు, ఎంపీపీలు ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, వారు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టలేకపోతున్నారు. కనీసం కళ్ల ముందు కనిపించే సమస్యలను కూడా పరిష్కరించలేక ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నామని ఆవేదన చెందుతున్నారు. నిబంధనల మేరకు జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు, సర్వసభ్య సమావేశాలను నిర్వహిస్తున్నప్పటికీ ఆయా సమావేశాల్లో చేసిన తీర్మానాలు అమలుకు నోచుకోవడం లేదు. అధికారులు మొక్కుబడిగా హాజరవుతుండడంతో సమావేశాలు నామమాత్రంగానే సాగుతున్నాయి. ప్రతి సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయం, రైతాంగ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సభ్యులు ఏకరవు పెడుతున్నా వాటికి పరిష్కారం లభించడం లేదు. మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగే సమావేశంలో మళ్లీ ఇవే అంశాలపై చర్చ జరిగే అవకాశాలున్నవి.

● రద్దయిన బీఆర్‌జీఎఫ్..

స్థానిక సంస్థల్లో భాగమైన జిల్లా పరిషత్‌లకు ప్రభుత్వం ప్రత్యేకించి నిధులు కేటాయించక పోవడంతో అవి నిర్వీర్యం అవుతున్నాయి. గతంలో కేంద్రం నుంచి వచ్చే బీఆర్‌జీఎఫ్ నిధులు ప్రస్తుతం రావడం లేదు. ఆ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. 14వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధులను మొత్తం నేరుగా గ్రామ పంచాయతీలకే విడుదల చేస్తుండడంతో జిల్లా, మండల పరిషత్‌లకు నిధులు రావడం లేదు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి ఏడాది నుంచి జిల్లా, మండల పరిషత్‌లకు నిధులు నిలిపి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎస్ఎఫ్‌సీ గ్రాంటును మూడేళ్లుగా విడుదల చేయడం లేదు. ఈ గ్రాంటు ద్వారా కరీంనగర్ జిల్లా పరిషత్‌కు ఏటా 4 కోట్ల నిధులు రావాల్సి ఉండగా, గత ప్రభుత్వ హయాంలో విడుదల చేయాల్సిన పెండింగు నిధులను మాత్రమే విడుదల చేశారు. అవి 30 లక్షల వరకు వచ్చాయి. బీఆర్‌జీఎఫ్, 14వ ఆర్థిక సంఘం ద్వారా జడ్పీకి కనీసం 38 నుంచి 42 కోట్ల వరకు నిధులు వచ్చేవి. అవి రాకుండా పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ నిక్షేపాలు ఎక్కువగా ఉన్నాయి.

గుట్టలను గ్రానైట్ కోసం లీజుకు ఇవ్వడం వల్ల రాయల్టీ, లీజుల రూపేణా గడిచిన పన్నెండేళ్లలో ప్రభుత్వానికి జమ అయిన నిధుల్లో జడ్పీకి 120 కోట్ల రూపాయల వరకు రావాల్సి ఉండగా, 15 కోట్లు మాత్రమే వచ్చాయి. టీఎస్ఎండీసీ నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌ల ద్వారా వస్తున్న ఆదాయంలో జడ్పీకి 20 శాతం నిధులు రావాల్సి ఉండగా, జిల్లాల విభజనకు ముందు 80 లక్షల రూపాయల వరకు వచ్చాయి. ఆ తర్వాత నిధులు రాలేదు. సాధారణ నిధి కింద కూడా నిధులు సక్రమంగా రావడం లేదు. జిల్లాలు వేరైనా తర్వాత జడ్పీ వేరు కాకపోయినా, ఆయా జిల్లాల నుంచి జడ్పీలకు జమ కావాల్సిన నిధులు జమ కావడం లేదు. దీంతో జిల్లా పరిషత్‌ల నిర్వహణ కష్టంగా మారింది.

● సమావేశాలకే పరిమితం..

ఏడాది కాలంగా జిల్లా పరిషత్ నుంచి గ్రామాల్లో ఒక్క పని కూడా జరగలేదు. స్టాండింగ్ కమిటీ, సర్వసభ్య సమావేశాలకే పరిమితం కావాల్సి వస్తున్నది. ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారారు. జడ్పీటీసీ సభ్యులు గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఆయా శాఖల అధికారులు కూడా వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేకించి ఎలాంటి నిధులు విడుదల చేయకపోవడం, జిల్లాల విభజనతో మండలాలు చెల్లా చెదురు కావడంతో జడ్పీ నిర్వీర్యంగా మారింది.

హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: సెప్టెంబర్ 1 న ఉమ్మడి జిల్లా జూనియర్స్(అండర్-19) హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి నర్సయ్య, బి లక్ష్మణ్, పోటీల నిర్వాహకుడు ఐరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని అల్గునూర్ ఐరీస్ వరల్డ్ పాఠశాలలో బాల, బాలికల విభాగాలలో ఈ పోటీలను నిర్వహించనున్నామన్నారు. విజేతలకు బహుమతులను అందించడంతోపాటు సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. పోటీలకు 1-1-1998 తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హులని, ఆసక్తి, అర్హత గల వారు ఎస్ఎస్‌సీ ఒరిజినల్ మెమోతో ఉదయం 9 గంటలకు పీఈటీ నాయుడుకు రిపోర్టు చేయాలని తెలిపారు.

ఎంపీ బాల్కసుమన్ రాజీనామా చేయాలి

● మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

గోదావరిఖని: టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ గోదావరిఖనిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయనందుకు పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎంపీ, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి ప్రాంతంలో నిమ్స్‌ను తలపించేలా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, దీనిపై సుమన్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. మెడికల్ కళాశాల ఏర్పాటుపై సమన్‌కు చిత్తశుద్ధి ఉంటే పోరాటం చేయాలని తాము పార్టీలకతీతంగా భాగస్వామ్యం అవుతామన్నారు. ఈ ప్రాంతంలో అత్యవసర కేసుల్లో హైదరాబాద్‌కు వెళ్లేలోపు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చలకు సిద్ధమని పొన్నం సవాల్ విసిరారు. టీబీజీకేఎస్ వల్ల కార్మికులకు ఒరిగిందేమి లేదన్నారు. గుర్తింపు ఎన్నికల్లో కార్మికులు టీబీజీకేఎస్‌ను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మూడేళ్లలో సింగరేణి స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు బడికెల రాజలింగం, గుమ్మడి కుమారస్వామి, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, రవికుమార్, బొంతల రాజేష్, కొలిపాక సుజాత, పెద్దెల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

బీడు భూములు సాగులోకి...

● నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

ధర్మపురి: తెలంగాణలోని బీడు భూములను సాగులోకి తీసుక రావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో 3,400 ఎకరాల బీడు భూములకు సాగునీరందించేందుకు రూ. 32 కోట్లతో నూతనంగా నిర్మించిన గోదావరి ఎత్తిపోతల పథకాలను సోమవారం మధ్యాహ్నం ఆయన ప్రారంభించారు. అనంతరం రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి నీరందించడానికి సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలతో అనేక సాగు నీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు చేపట్టారని ఆయన తెలిపారు. కాళేశ్వరంలో లిఫ్టు చేసి ఎల్లంపల్లి ప్రాజెక్టును నిండు కుండలా మార్చబోతున్నట్లు ఆయన వివరించారు. టూరిజం, మత్స్య సంపద, ఎత్తిపోతల పథకం కింద ఆయకట్టు నదికి అటు ఇటు రైతులకు పెద్ద ఎత్తున నీరందించే అవకాశముందని ఆయన తెలిపారు. ఎస్ఆర్ఎస్‌పీ నింపడం కోసం వేయి కోట్లు ఖర్చు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఈ పనులు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరంది రైతుల కష్టాలు తీరుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మంథని, కాళేశ్వరం ప్రాజెక్టులకు అటవీ అనుమతి లభించలేదని, ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కూడా రాలేదన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టుకు కేవలం 106 కోట్లు ఖర్చు చేసి వదిలిపెట్టారని, ఎల్లంపెల్లి ప్రాజెక్టుకు ఒక లిఫ్టు కూడ బిగించలేదని ఆయన విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని దమ్మన్నపేట, స్తంభంపల్లి, వెలగటూర్ గోదావరి ఎత్తిపోతల పథకాలు మంజూరు దశలో ఉన్నాయన్నారు. ధర్మపురి అక్కపెల్లి చెరువు, జగదేవ్‌పేట జంగల్‌నాల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలోని దొంతాపూర్, ఎడపల్లి, జైనా, రాజారం, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో 8,500 ఎకరాల బీడు భూములు సాగులోకి తీసుకరావడం కోసం 80 కోట్లు నిధులు మంజూరు చేయించి ఎత్తి పోతల పథకాలు పారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఐడీసీ రాష్ట్ర చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఐడీసీ ఎండీ సురేష్‌కుమార్, జగిత్యాల ఆర్‌డీవో నరేందర్, ఐడీఎసీ ఎస్ఈ లక్ష్మారెడ్డి, ఈఈ భాషానాయక్, డీఈఈలు కుమారస్వామి, మహేష్‌చందర్‌రావు, ధర్మపురి, వెలగటూర్ జడ్పీటీసీలు బాదినేని రాజమణి-రాజేందర్, గంగుల పద్మ-అశోక్, ధర్మపురి, వెలగటూర్ ఎంపీపీలు కొండపెల్లి మమత, పునుగోటి శ్రీనివాస రావు, దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ అల్లం దేవమ్మ, వైస్ ఎంపీపీ అయ్యోరు రాజేష్‌కుమార్, ధర్మపురి, జైనా పీఏసీఎస్ చైర్మన్లు బాదినేని రాజేందర్, సౌళ్ల నరేష్, వైస్ ఎంపీపీ అయ్యోరు రాజేష్‌కుమార్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఆసిఫ్, వైస్ చైర్మన్ మ్యాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రామకృష్ణాపూర్: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో బాగంగా సోమవారం మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఆర్కే-1ఏ, ఆర్కేఓసీపీ, ఏరియా ఆసుపత్రిలను ఎస్‌ఓటూజీఎం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 5న జరగనున్న ఎన్నికలలో మందమర్రి ఏరియాలో 6300 మంది కార్మికులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఆయన వెంట డీజీఎం పర్సనల్ గోవింద రాజు, ఆర్కేఓసీపీ మేనేజర్ వెంకటేశ్వర్లు, డీవైపీఎం జగదీశ్వర్, ఓవీపీ పీఓ సత్యబోస్ పాల్గొన్నారు.

అందరి దృష్టి బెల్లంపల్లి రీజియన్‌పైనే..

- సింగరేణిలోనే అత్యధికంగా 20,494 మంది కార్మికులు ఇక్కడే
- ఒక్క శ్రీరాంపూర్‌లోనే 12,036 మంది

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) : సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో అందరి దృష్టి అత్యధిక కార్మికులున్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రీజియన్ పైనే కేంద్రీకరించబడింది. ఇందులో 1500 మంది కార్మికులు కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనికి వస్తారు. సింగరేణిలో మొత్తం 55,701 మంది కార్మికులు ఉండగా అందులో 20,494 మంది మంచిర్యాల జిల్లాలోనే ఉన్నారు. జిల్లాలోని బెల్లంపల్లిలో 1897 మంది, మందమర్రిలో 6561 మంది, శ్రీరాంపూర్‌లో 12036 మంది ఉన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మూడు ఏరియాల్లో 17,359 మంది కార్మికులు ఉన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6961 మంది, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో 10,729 మంది ఉన్నారు. ఇందులో కొత్తగూడెంలో 3,863 మంది, కొత్తగూడెం హైదరాబాద్ కార్పోరేట్‌లో 2606 మంది, మణుగూరులో 3017 మంది, ఇల్లందులో 1243 మంది పని చేస్తున్నారు. మొత్తానికి బెల్లంపల్లి రీజియన్‌లో విజయం సాధించి మరో ఒకటి, రెండు ఏరియాలు గెలుచుకుంటే సునాయాసంగా గుర్తింపు సంఘంగా విజయం సాధించవచ్చని యూనియన్ సంఘాల ఆలోచనగా ఉంది. దీంతో ప్రతి ఒక్కరూ బెల్లంపల్లి రీజియన్‌పైనే దృష్టి కేంద్రీకరించారు.

● నేతలంతా బెల్లంపల్లి రీజియన్‌లోనే..

సింగరేణి కార్మిక సంఘాల నేతలంతా బెల్లంపల్లి రీజియన్‌లోనే తిరుగుతున్నారు. శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రిలలోనే తమ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఉదయం మొదలు సెకండ్ షిఫ్టులో కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇప్పటికే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్‌లు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయి. టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ నాయకులు సైతం గనుల్లో తిరుగుతున్నారు. సమన్వయ కమిటీలనువేసి పనిలో నిమగ్నమయ్యారు. యూనియన్ అధ్యక్షుడు మొదలు ప్రతీ ఒక్కరు ఇదే పని చేస్తున్నారు. బెల్లంపల్లి రీజియన్ సింగరేణికి గుండెకాయ లాంటిది. సంస్థకు వచ్చిన లాభాలలో రూ. 550 కోట్లకు పైగా సాధించి పెట్టింది బెల్లంపల్లి ఏరియానే. ఇలాంటి ఏరియాల్లో కార్మికులలో చైతన్యం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఉద్యమాలకు, పోరాటాలకు, త్యాగాలకు బెల్లంపల్లి రీజియన్ ఒక సింబాలిక్‌గా పేర్కొనవచ్చు. ఇలాంటి బెల్లంపల్లి రీజియన్‌పై అన్ని యూనియన్‌లు, రాజకీయ పార్టీలు తమ దృష్టిని కేంద్రీకరించాయి. టీఆర్ఎస్, కాం గ్రెస్, టీడీపీ, సీపీఐ, బీజేపీ పార్టీల నాయకులు పర్యటించనున్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయంగా 2019 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రచారంలో బాగస్వాములు అవుతున్నారు.

తెరపైకి ఏడు రోజుల పని దినాలు

● నల్ల బ్యాడ్జీలతో హెచ్ఎంఎస్ నిరసన



శ్రీరాంపూర్‌లో నల్లబ్యాడ్జీలు ధరిస్తున్న నాయకులు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: బొగ్గు సంస్థలలో ఏడు రోజుల పని దినాలను కేంద్ర ప్రభుత్వం మరోసారి తెరపైకి తీసుకువచ్చింది. దశాబ్దం క్రితం కూడా ఈ ప్రయత్నం జరిగింది. ఎంటయూ నుంచి తొలగిస్తేనే సంతకాలు చేస్తామని జాతీయ కార్మిక సంఘాలు హెచ్చరించాయి. సోమవారం ఏడు రోజుల పని దినాల ప్రతిపాదనకు వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.

శ్రీరాంపూర్: బొగ్గు పరిశ్రమల్లో 7రోజుల పని దినాన్ని అమలు చేస్తామని వేజ్‌బోర్డులో యాజమాన్యాలు ప్రకటించడాన్ని నిరసిస్తూ సోమవారం శ్రీరాంపూర్‌లోని గనుల వద్ద హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. 7రోజుల పని విధానం అమలు చేస్తే కార్మికులకు ష్టైడేలు వర్తించవని పేర్కొన్నారు. ఆర్కె-7, ఆర్కెన్యూటెక్, ఆర్కె-8గనిలో హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, గోళ్ల సత్యనారాయణ, కరీముల్లా, తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఓసీపీ, ఎస్సార్పీ-1,3, ఆర్కె-5గనుల్లో హెచ్ఎంఎస్ నాయకులు వినయ్, కల్వ శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, సంపత్, పొగాకు రమేష్, హన్మంతరావు, చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులకు హాజరయ్యారు.

జైపూర్ : సింగరేణి కార్మికుల పదో వేతన ఒప్పందంకు సంబంధించి జేబీసీసీఐ సమావేశంలో సింగరేణిలో ఏడు పని దినాలను ప్రవేశపెట్టేందుకు కోలిండియా కుట్ర చేస్తోందని హెచ్ఎంఎస్ ఐకే గ్రూప్ కార్యదర్శి తిప్పారపు సారయ్య ఆరోపించారు. సోమవారం ఇందారం 1ఏ గని ఆవరణలో హెచ్ఎంఎస్ నాయకులతో కలిసి కోలిండియా కుట్రను వ్యతిరేకిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు ఐకే1ఏ పిట్ కార్యదర్శి మీస కొమురయ్య నాయకులు కుమ్మరి భూమయ్య, కంబాల నర్సయ్య, చుంచు అశోక్, విజయబాబు, హనుమాండ్ల సతీష్, తొంగల మల్లేశ్, జగ్గయ్య, నారాయణ, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి డ్రాఫ్ట్, కోర్, జేబీసీసీఐ సమావేశాలు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) : బొగ్గు గని కార్మికుల పదవ వేతన ఒప్పందంపై జేబీసీసీఐ డ్రాఫ్ట్ కమిటీ, కోర్ కమిటీ సమావేశాలు 29, 30 తేదీల్లో రాంచీలో జరగనున్నాయి. అలాగే పూర్తి స్థాయి జేబీసీసీఐ (వేతన కమిటీ) సమావేశం ఈ నెల 31న కోల్‌కతాలో జరగనుంది. కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ బట్టాచార్య ఇదే రోజు పదవి విరమణ గావించనున్నారు. మధ్యాహ్నంలోపు ఒప్పందమా లేక వాయిదానా అనేది తేలనుంది. బేసిక్ వీడీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్‌పై 20 శాతం వేతనం పెంపుతో పాటు నాలుగు శాతం కోల్‌పిల్ట్ అలవెన్సులను యథాతథంగా ఉంచుతూ ఎంటయూ చేసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం కోల్ ఇండియా అటెండెన్స్ బోనస్‌పై ఏడు రోజుల పని దినాలు లాంటి నిబంధనలను తెరపైకి తెచ్చిన నేపథ్యంలో జరుగుతున్న ఈ సమావేశాలు కీలకంగా మారాయి.

రేపు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న వేణుగోపాలచారి

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా యూనియన్ జనరల్‌బాడీ సమావేశానికి, ఎన్నికల ప్రచార కార్యక్రమానికి యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.వేణుగోపాలచారి రానున్నారని హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన యూనియన్ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల్లో యూనియన్ అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార సరళి తదితర అంశాలపై చర్చించేందుకు వేణుగోపాలచారి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్‌లోని సీఈఆర్ క్లబ్‌లో హెచ్ఎంఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలతో ముఖాముఖి చర్చలో వేణుగోపాలచారి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తాడిచెర్ల ఓసీ గనులను ప్రైవేటీకరించే యత్నాలు

● ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సీతారామయ్య

శ్రీరాంపూర్: సింగరేణి పరిధిలో నిర్వహించాల్సిన తాడిచెర్ల ఓపెన్‌కాస్టు గనులను మళ్ళీ ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, టీబీజీకేఎస్ యత్నిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3గని గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. తాడిచెర్ల-1,2గనులను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నాలు చేయగా గతంలో తాము అడ్డుకున్నామని పేర్కొన్నారు. తాడిచెర్ల-1ఓసీపీని ఎంఎన్ఆర్ అనే ప్రైవేట్ కంపెనీకి ధారాదత్తం చేశారని, దీన్ని వ్యతిరేకిస్తూ అన్ని రాజకీయ పార్టీలను, కార్మిక సంఘాల జేఏసీని కలుపుకుని గోలేటి నుంచి కొత్తగూడెం వరకు బస్సు యాత్రలు, సెక్రెటేరియట్ ఎదుట ధర్నా చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిలుపుదల చేశామన్నారు. సింగరేణిలో తమ యూనియన్ కాకుండా ఇతర యూనియన్లు గెలిస్తే తాడిచెర్ల ఓసీపీలతో పాటు అన్‌శెట్టిపల్లి, పునుకుడుచెల్క, పెనుగడప ఓసీపీలను కూడా ప్రైవేటీకరిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా, వీరమల్లు, కలవేన శ్యాం, వేణుమాధవ్, మురళీ చౌదరి, సారేందర్, చక్రపాణి, సమ్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భూపాలపల్లిలో స్వచ్ఛ్ పక్వాడ

భూపాలపల్లిటౌన్: భూపాలపల్లి ఏరియాలోని పలు గనులు, డిపార్ట్‌మెంట్లలో స్వచ్ఛ్ భారత్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జీఎం కొండయ్య హాజరై ముందుగా కార్మికులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. భారత దేశం ప్రపంచానికి యోగా, ఆయుర్వేదాన్ని పరిచయం చేసిందన్నారు. అలాంటిది స్వచ్ఛతతో కూడా దేశం ప్రపంచానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. గుట్కాలు, పాన్సు, సిగరేట్లు, మద్యం సేవించే ప్రక్రియకు పూర్తిగా స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం పద్మనాభరెడ్డి, అధికార ప్రతినిధి రాజేంద్ర కుమార్, గని మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎస్ఈ సివిల్ శివరావు, సీనియర్ పీవోలు తిరుపతి, సంక్షేమ అధికారి మదార్‌సాహెబ్ పాల్గొన్నారు.

'కార్మికుడి ఆత్మగౌరవం కాపాడేది హెచ్ఎంఎస్ మాత్రమే'

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికుడి ఆత్మగౌరవాన్ని కాపాడేది హెచ్ఎంఎస్ మాత్రమేనని యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం 7 ఎల్ఈపీలో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్ కార్మికుల ఆత్మగౌరవాన్ని యాజమాన్యానికి తాకట్టు పెట్టిందన్నారు. అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నా పట్టించుకోలేదన్నారు. జేబీసీసీఐ లో చేసిన ఒప్పందాలను అమలుకాకుండా టీబీజీకేఎస్ అడ్డుకున్నట్లు రియాజ్ ఆరోపించారు. యూనియన్‌లో చేరిన30 మంది నికం డువాలు కప్పి ఆహ్వానించారు. గేట్ మీటింగ్‌లో దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రావు, తిరుపతి, మొగిలి, పెరుమయ్య పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోండి

రామగిరి: సింగరేణిలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నికోవాలని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్‌అహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం ఏఎల్‌పీలో నిర్వహించిన గేట్ మీటింగ్ ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘంగా గెలిచిన టీబీజీకేఎస్ కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధి చూపలేదన్నారు. కార్మికుల సమస్యలపై స్పందిస్తున్న హెచ్ఎంఎస్ నాయకత్వాన్ని కార్మికులు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

'సంస్థను కుదిస్తున్న సంఘాలను తరిమికొట్టాలి'

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్‌లో లక్షా 16వేల మంది కార్మికులను 55వేలకు కుదించి యాంత్రీకరణతో గనులను తగ్గించిన కార్మిక సంఘాల నాయకులను గనుల వద్దకు రాకుండా తరిమికొట్టాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(జీఎల్‌బీకేఎస్)రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వారసత్వ ఉద్యోగాలు, ఎడ్లబండల కార్మికుల పర్మినెంట్, కార్మికులకు మౌలిక వసతులు వంటి ఎన్నో హక్కులను సాధించుకున్నారని పేర్కొన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాన్ని పోగొట్టిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ లాంటి సంఘాలే మళ్ళీ సాధిస్తామంటూ ఓట్ల కోసం వస్తున్నారని పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, టీబీజీకేఎస్ నాయకులు ఆ హక్కులను కార్మికులు రాకుండా చేశారని పేర్కొన్నారు. సమావేశంలో జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాములు, తిరుపతిరెడ్డి, కొప్పుల లచ్చన్న, రాజయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కొండపర్తి శంకర్, శ్రీనివాస్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

ఎన్నికలపై డైరెక్టర్(పా) వీడియో కాన్ఫరెన్స్

రామగిరి: సింగరేణిలో నిర్వహించే గుర్తింపు సంఘం ఎన్నికల పై అన్ని ఏరియాల జీఎంలతో సోమవారం డైరెక్టర్(పా) పవిత్రన్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఆయా ఏరియాల్లో ఓటర్ల సంఖ్య, బూత్‌ల ఏర్పాటుల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అందులో బాగంగా ఎన్నికల నిబంధనలు, అమలు చేయాల్సిన విధానపరమైన అంశాలను ఉన్నతాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3,ఏపీఏ జీఎంలు రాజేందర్ రెడ్డి, వీరారెడ్డి, ప్రాజెక్టు అధికారి వీరాస్వామి, డీజీఎం(సివిల్) నాగేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ ధన్‌పాల్ శ్రీనివాస్,ఎస్ఎస్‌వో లక్ష్మీనారాయణ, సీనియర్‌పీవో మారుతీ, కంప్యూటర్ ప్రోగ్రామర్ రజనీకుమారిలు పాల్గొన్నారు.


ఎదురుగట్ల వెంకటేశ్వరస్వామి భూమిలో నాటిన పండ్ల మొక్కలు

హరితహారంలో ఆదర్శం..

ఎకరం భూమిలో 1,750 పండ్ల మొక్కల పెంపకం

ఉపాధి హామీలో సామాజిక ప్లాంటేషన్ ఏర్పాటు

వేసవిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ఎదురుగట్ల గ్రామస్థులు

వేములవాడ టౌన్: హరితహారం కార్యక్రమాన్ని ఆ గ్రామ ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. గతంలో నాటిన మొక్కలు చాలావరకు కనిపించకుండా పోయాయి. సర్పంచ్ సోయినేని లహరి, ఎంపీపీ రంగు వెంకటేశ్ ఆధ్వర్యంలో గ్రామంలోని వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ఆవరణలోని ఎకరం భూమిలో 1,750 పండ్ల మొక్కలను నాటారు. హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడుతున్నారు. వాటి బాధ్యతను గ్రామ ప్రజలు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఆ మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షిస్తూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వేమలవాడ మండలం ఎదురుగట్ల వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలోని ఆరు ఎకరాల భూమిలో గత సంవత్సరం హరితహారం కార్యక్రమంలో భాగంగా గుంతలు తవ్వారు. కలెక్టర్ నీతూ ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ కలిసి మొక్కలు నాటి ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, అంగన్‌వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున పండ్ల మొక్కలను నాటారు. వేసవి కాలంలో మొక్కలను నీరందించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. బోరు పైపుల, వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని అందించి మొక్కలను సంరక్షించారు. ప్రస్తుతం నాటిన ఒక్కమొక్క కూడా ఎండిపోకుండా ప్రతీ మొక్కను జాగ్రత్తగా చూసుకుంటున్నారు. గతంలో నాటిన ఉసిరి, అల్లనేరేడు మొక్కలు ప్రస్తుతం కాపునకు వచ్చాయి.



ఉపాధిహామీ నిధులతో సంరక్షణ..

కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద వేంకటేశ్వరస్వామి వారి ఆలయ స్థలంలో మొక్కలు నాటారు. ఉపాధి హామీ, మండల అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మొక్కల సంరక్షణ కింద రూ. 45 వేలు మంజూరు చేశారు. మొక్కల సంరక్షణకు నెలకు రూ.5 వేల చొప్పున పది నెలల పాటు చెల్లించారు. దీంతో గ్రామస్థులు ఉపాధిహామీ అధికారుల ప్రత్యేక సంరక్షణలో మొక్కలు పెరుగుదల సాధ్యమవుతోంది. మరో రెండు సంవత్సరాల్లో ఈ మొక్కలు కాతకు వస్తాయని అధికారులు తెలుపుతున్నారు.

గ్రామస్థుల సహకారంతోనే మొక్కల సంరక్షణ

సోయినేని లహరి, ఎదురుగట్ల, సర్పంచ్



మా గ్రామ ప్రజల, వార్డు మెంబర్‌లు, వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ, మెంబర్ల సహకారంతోనే 1,750 పండ్ల మొక్కలను కాపాడుతున్నాము. వేసవి కాలంలో వాటర్ ట్యాంకర్‌ల ద్వారా, బోరుబావుల ద్వారా నీటిని అందించాము. ప్రస్తుతం మొక్కలు ఏపుగా పెరిగాయి. ప్రజల సహకారంతోనే మొక్కలను సంరక్షిస్తున్నాం. ఉపాధిహామీ ఏపీవో, ఎంపీడీవోల సహకారం కూడా అందింది. మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

సందర్భం...

ఒకటే గమ్యం




ధ్యాన్‌చంద్ (ఫైల్)

● అరకొర వసతులతో అద్భుత ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు ● నేడు జాతీయ క్రీడా దినోత్సవం

కరీంనగర్ స్పోర్ట్స్: ఇంట్లో నాన్న తిడితే ఆందోళన.. కళాశాలలో అధ్యాపకులు మందలిస్తే ఆవేదన.. మార్కులు తక్కువస్తే నైరాశ్యం.. ఓడిపోతే వైరాగ్యం.. ఎందుకీ వైపరీత్యం.. ఉక్కులాంటి సంకల్పంతో ముందుకు సాగాల్సిన యువతలో ఎందుకీ నిస్తేజం. జీవితంలో గెలుపు ఓటములు సహజమని.. ఎంత నిబద్ధతతో వ్యవహరిస్తున్నామన్నదే ముఖ్యమని ఎందుకు మర్చిపోతుంది ఈ యువజనం.. చిన్ననాటి పుస్తకాలు, మార్కులు అనే గిరిలో కూరుకుపోతున్న నవతరం గెలుపొస్తే ఆకాశమే హద్దుగా.. ఓడిపోతే పాతాళమే దిక్కుగా వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.. క్రీడాస్ఫూర్తి లేకపోవడమే అందుకు కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.. పిల్లల్లో జీవితంపై సానుకూల దృక్పథం పెరగడానికి దోహదపడే క్రీడలపై అటు పాలకులకు.. ఇటు తల్లిదండ్రులకు ఉన్న చిన్న చూపు చిన్నారుల్లో, యువతలో అశాంతిని నింపుతోంది. క్రీడల్లో గెలుపు ఓటముల మధ్య తేడా తెలియదు.. ఆటలాడడం వల్ల కలిగే ప్రయోజనమిదే. ఈ నేపథ్యంలో వ్యక్తి జీవితంలో ఇంతటి ప్రాశస్త్యంగల క్రీడల ప్రాధాన్యాన్ని జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా పరిశీలిద్దాం...

● **నేపథ్యం...**

భారత దేశ హాకీ గొప్పదనాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసిన మహా క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్. హాకీ అనే పదానికి మారుపేరుగా నిలిచిన మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు ఆగస్టు 29న మనం జాతీయ క్రీడా దినంగా నిర్వహించుకుంటున్నాం. మన జాతీయ క్రీడను ప్రపంచ నలుమూలలా వ్యాపింపజేసిన హాకీకి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించి పెట్టిన ఆ మహామనిషి ప్రపంచ హాకీ చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచి పోయాడు. ఆయన గౌరవార్థం ఆయన జయంతి రోజు జాతీయ క్రీడా దినంగా ప్రకటించింది.


టీపీఎల్ కబడ్డీ పోటీల వ్యూ(ఫైల్)

మెగా ఈవెంట్లకు వేదికగా జిల్లా...

ఈ సంవత్సరం కరీంనగర్ జిల్లా మూడు మెగా ఈవెంట్లకు వేదికగా నిలిచింది. జిల్లా కేంద్రానికి సమీపంలోని కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో 62వ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలు, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలు, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం, ఎస్సారార్ కళాశాల మైదానాల్లో కరీంనగర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల నిర్వహణతో జిల్లా పేరు జాతీయ స్థాయిలో మారుమ్రోగింది.



అంతర్జాతీయ వేదికపై పతకం అందుకున్న మధుసూదన్(ఫైల్)


అంతర్జాతీయ వేదికపై పతకాలతో అంజన

● **జిల్లా క్రీడారత్నాలు...**

విభిన్న క్రీడల్లో రాణిస్తూ... జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాష్ట్ర కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారు జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు.

● **మాస్టర్ అథ్లెటిక్స్‌లో కీర్తికిరీటం... మధుసూదన్**

మాస్టర్ అథ్లెటిక్స్‌లో అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి బహుమతులను అందుకున్న జిల్లాకు చెందిన ఎలగందుల మధుసూదన్ మరింత పట్టుదలతో మలేషియాలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పాల్గొని రజత పతకం సాధించారు. 2012లో మాస్టర్స్ అథ్లెటిక్స్ ప్రారంభించిన మధుసూదన్ అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలను సొంతం చేసుకున్నారు. మలే షియాలోని కౌలలాంపూర్‌లో ఆగస్టులో జరిగిన 31వ అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో 65+ సం వత్సరాల విభాగంలో 5 కిలోమీటర్ల రేస్‌లో రజత పతకం సాధించి జిల్లాకు గర్వంగా నిలిచారు.

● **ఆత్మవిశ్వాసమే ఆయుధంగా... అంజన**

ఆత్మవిశ్వాసమే ఆయుధంగా జిల్లాకు చెందిన ఇరవెల్లి అంజన జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లా, రాష్ట్ర క్రీడా పతాకాన్ని రెపరెపాలడిస్తోంది. ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు చెందిన అంజన తన చిన్నతనంలోనే కరీంనగర్ కాంటినెంటల్ బుడోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో చేరి శిక్షణ తీసుకుంది. జపాన్, నేపాల్, ఇండోనేషియా, థాయిలాండ్, శ్రీలంక, బ్యాంకాక్, మలేషియా, సింగపూర్, తదితర దేశాల్లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో అనేక పతకాలను సాధించింది.

● **ఖో-ఖోలో ఎదురేలేని వీరుడు... ఆనంద్**

